# కడశిల్ప గ్రామానికి రేషన్ బియ్యం ఎప్పుడిస్తారు?

### 14 రోజులైనా ప్రారంభం కాని రేషన్ పంపిణీ

**చింతపల్లి సెప్టెంబర్ 14 పెన్ పవర్**

కొత్తపాలెం పంచాయతీ కడశిల్ప గ్రామంలో ఈ నెల లో 14 రోజులు గడిచిన కానీ ఇప్పటివరకు రేషన్ బియ్యం ఇవ్వకపోవడంతో పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మరో ఏడాది పాటు ప్రతీ మనిషికి 5 కిలోల చొప్పున బియ్యం ఉచితంగా సరపర చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో ప్రజల సంతోషపడ్డారు. ఆ బియ్యమేమో కానీ నెలవారీగా ఇచ్చే రేషన్ కోట కూడా విడుదల కాకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. దీంతో సెప్టెంబర్ నెల కోట బియ్యం విడుదల కాలేదని ప్రజలంతా రేషన్ బియ్యం లేక అల్లాడిపోతున్నారు. అసలు తినడానికి బియ్యం అందుబాటులోకి ఈ నెల వస్తాయా లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కారణలేవైన నెలవారి బియ్యం




ఇవ్వకుండా పస్తులంచడం ప్రభుత్వానికి తగదని పేద ప్రజలు అంటున్నారు. ఒకటి రెండు రోజుల్లో నైనా బియ్యం కోట విడుదల చేసి పంపిణీ చేసే కార్యక్రమం చెయ్యాలని కోరుతున్నారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## అమ్మవారి దారకొండ పంచాయతీ

# ప్రజల బాధలు వర్ణనాతీతం

### నిత్యవసర వస్తువులు తెచ్చుకోవాలన్న ప్రాణం పనంగా పెట్టాల్సిందే
### అత్యవసర అనారోగ్య సమస్యలు వస్తే అంబులెన్స్ రాలేని పరిస్థితి
### ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 14**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం అమ్మవారి దారకొండ పంచాయతీ ప్రజలకు తుఫాన్ కారణంగా ఏర్పడిన బాధలు వర్ణనాతీతమని గూడెం కొత్త వీధి మండల తెలుగు యువత అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు అన్నారు. అమ్మవారి దారకొండ పంచాయతీలో గల గ్రామాలైన గొల్లపల్లి,తడకపల్లి, పెబ్బంపల్లి,చేలక వీధి,దుర్గం, రైలు గడ్డ, జాజి పాకలు ప్రజలు తుఫాన్ కారణంగా కనీసం నిత్యవసర సరుకులు తెచ్చుకోవడానికి కూడా వీలు లేకుండా వాగులు పొంగి ప్రవహిస్తుండటం, కల్వర్టును కొట్టుకుపోవటం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారు ఏమైనా నిత్యవసర వస్తువులు తెచ్చుకోవాలంటే వాగు దాటి రావాల్సి వస్తుందని తెలిపారు. గత ప్రభుత్వా నిర్లక్ష్యం కారణంగా ఈ పంచాయతీకి సరైన రోడ్లు, వంతెనలు లేవు అని ఈ పంచాయతీకి ప్రస్తుత ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. చామ గడ్డ నుండి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి గ్రామాలకు ఈ వాగు దాటి ప్రయాణం చేయాల్సి ఉంటుందని, వర్షాకాలంలో ఈ వాగు పొంగి ప్రవహిస్తుందని ఎమర్జెన్సీ అయినా ప్రాణాలు అరచేత పెట్టుకొని ఊర్లో ఉండిపోవాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వెళ్లాలన్నా, నిత్యవసర సరుకులు తెచ్చుకోవాలన్నా ఈ వాగు దాటి తెచ్చుకోవాల్సిందేనని తెలిపారు. గత ఆదివారం నాడు కురిసిన వర్షానికి పంచాయతీలో ఉన్న కొద్దిపాటి గ్రావెల్ రోడ్డుకు ఇరువైపులా చెట్లు రోడ్ల మీద పడిపోయి రోడ్డు పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. కావున అధికారులు ప్రభుత్వం స్పందించి అమ్మవారి దారకొండ పంచాయతీ ప్రజలకు రవాణా ఇబ్బందులు తగ్గించేందుకు బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.







## దారకొండ,గుమ్మురేవుల దుప్పులవాడ పంచాయతీల్లో

# వరద నష్టం అంచనా..

### ఎంపీడీవో ఉమామహేశ్వరరావు బృందం








**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 14**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం లోని దారకొండ,గుమ్మరేవుల, దుప్పుల వాడ గ్రామపంచాయతీలో ఇటీవల కురిసిన భారీ కుంభవృష్టి వర్షానికి తీవ్రంగా నష్టపోయిన గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పర్యటించింది. ఈ బృందం దెబ్బతిన్న గ్రామాలలో పర్యటించి అక్కడ జరిగిన నష్టం వివరాలను సేకరించారు. ఇందులో భాగంగా దార్లగొంది గ్రామంలో రహదారులు డామేజ్ కావడం, 10 ఎకరాల్లో పంట నష్టం జరగడం,నిమ్మచెట్టు గ్రామంలో రోడ్లు తీవ్రంగా పాడవడం, 17 ఎకరాలలో పంట నష్టం జరగడం,గంగవరం గ్రామంలో బ్రిడ్జి కొట్టుకొని పోవడం, 10 ఎకరాల్లో వరి పంట డామేజ్ కావడం, అగ్రహారం బ్రిడ్జ్ కొట్టుకు పోవడం, అక్కడ కూడా 15 ఎకరాల్లో పంట డామేజ్ కావడం,చోడిరాయి బ్రిడ్జి కూడా కొట్టుకుపోవడం,ఆరు ఎకరాల్లో పంట డామేజ్ కావడం, మాదిగమల్లు బ్రిడ్జి కొట్టుకొని పోవడం వంటి వివరాలను సేకరించారు. పూర్తిస్థాయిలో ఐదు ఇల్లు,25 ఎకరాల పంట నష్టం ముసలి వీధిలో జరిగాయని అలాగే పది ఎకరాలు పూర్తిగా పోవడం రెండు జతల ఎద్దులు చనిపోవడం కమ్మరి తోటలో 20 ఎకరాలు క్రాప్ డామేజ్ కావడం వంటివి జరిగాయని ఇంకా పూర్తిస్థాయిలో సమాచారం సేకరించడం జరుగుతుందని ఎంపీడీవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి జే. పాపారావు మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు,ఏఈ ప్రాజెక్టు జి వి ఎస్ ప్రకాష్, కార్యదర్శి బి.శ్రీనివాసరావు వెంకట్రావు సచివాలయ సిబ్బంది మరియు దారకొండ సర్పంచ్ ఎం.రాజు గుమ్మిరెవల సర్పంచ్ కమలమ్మ, దుప్పులవాడ సర్పంచ్ కె, కుమారి ధారకొండ ఎంపీటీసీ మాడి రామన్న,గుమ్మరేవుల ఉపసర్పంచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి ప్రాణాలు అంటే ప్రభుత్వానికి అంత చులకనా

### మరణించిన కుమారి కుటుంబానికి పాతిక లక్షలు ఇవ్వాలి
### బీసీవై పార్టీ పాడేరు జిల్లా ఇంచార్జ్ కిల్లో రాజన్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్త వీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 14**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అల్లూరి సీతా రామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం గాలికొండ పంచాయితీ చట్రాపల్లి గ్రామంలో కొండ చరియాలు విరిగిపడి ప్రాణ ఆస్తి నష్టాలు సంభవించాయని ఇది చాలా విచారకరమని బీసీవై పార్టీ పాడేరు ఇంచార్జ్ కిల్లో రాజన్ మీడియాతో అన్నారు. వారు ఒక బృందంగా ఏర్పడి శనివారం సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి వారికి నిత్యవసర వస్తువులను, రేకులను,దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ గిరిజనుల ప్రాణాలు అంటే ప్రభుత్వానికి చులకనగా ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. అచ్చుతాపురం,పరవాడ సేజ్ లలో ప్రమాదం సంభవించి మరణించిన క్షతగాత్రులకు కోటి రూపాయలు ప్రకటించిన ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యం వల్ల మరణించిన గిరిజన మహిళకు 5 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించటం విడ్డూరంగా ఉందని అన్నారు. గిరిజనుల ప్రాణాలకు కేవలం 5 లక్షల రూపాయలకే ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. మరణించిన కుమారి కుటుంబానికి 25 లక్షల రూపాయలు, ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు పది లక్షల రూపాయలు, నిర్వాసితులైన గ్రామ ప్రజలందరికీ 5 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. క్షతగాత్రులను ఆదుకోవటానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## పంట నష్టం అంచనాకై మండల అధికారులు పర్యటన




**గూడెం కొత్త వీధి, పెన్ పవర్ సెప్టెంబర్14**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దారకొండ గుమ్మరేవుల పంచాయతీలలో ఏర్పడిన పంట నష్టం, ఇతర అంశాలపై అంచనా వేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారి తుచ్చా మధుసూదన్ రావు,ఇఓపిఆర్డి పాపారావు, ఇతర అధికారులు పలు గ్రామాలలో పర్యటించారు. నిమ్మచెట్టు వీధి, దార్లగొంది, డి అగ్రహారం, మాదిగ మల్లు పరిసర గ్రామాల్లో పర్యటించి తుఫాన్ కారణంగా ఏర్పడిన నష్టాన్ని గురించి ఆరా తీశారు. తుఫాన్ కారణంగా ఏర్పడిన నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని వివరించారు. రోడ్లు బ్రిడ్జిలు, గృహాలు పశువులు, పంటలు, వ్యవసాయ భూములు ఇలా ఏర్పడిన ప్రతి నష్టాన్ని అంచనా వేస్తున్నారు. స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు, ఎంపీటీసీ మాడి రామన్న లతో సమావేశమై జరిగిన నష్టాన్ని గురించి ఆరా తీశారు.



## యువత క్రీడల్లో రాణింపుతో గుర్తింపు...!

### వాలీబాల్ కిట్ ను అందజేసిన 'నేను సైతం' డైరెక్టర్ సురేష్ పట్నాయక్



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 14**

క్రీడలలో రాణించి, యువత జీవితంలో మంచి గుర్తింపును పొందాలని నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ సురేష్ పట్నాయక్ ఆకాంక్షించారు శనివారం మండలంలోని ,డౌనూరు గ్రామానికి చెందిన యువతకు నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.శివప్రసాద్ ఆదేశాలతో, గ్రామ పెద్దలతో కలిసి వాలీబాల్ కిట్ ను పంపిణీ చేసిన ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసవకుండా క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు జీవితంలో మంచి గుర్తింపు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## చట్రాపల్లి బాధితులకు ఉపాధ్యాయ సంఘాల చేయూత



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 14**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం చట్రాపల్లి గ్రామంలో కొండచరియలు విరిగిపడి ప్రజలు నిరాశ్రయులయ్యారన్న విషయాన్ని తెలుసుకున్న గూడెం కొత్తవీధి మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వారికి ఏదైనా సహాయం చేయాలని సంకల్పించి అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు శనివారం సపర్లలో పునరావాస కేంద్రంలో ఉన్న చట్రాపల్లి బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు బాధితులకు నిత్యవసర సరుకులు,దుస్తులు, వంట పాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తగ్గి సత్యనారాయణ,రామన్న, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులైన కిల్లంగి పెద్దబ్బాయి, ముక్కలి కామేశ్వరరావు, రామరాజు,సేవా రాజారావు, వీరయ్య దొర,రెడ్డి వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, ధారబాబు, గణపతి రావు,వీరబాబు, బాలకృష్ణ, భాను, తదితరులు పాల్గొన్నారు.

## చట్రాపల్లి బాధితులకు మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆర్థిక సహాయం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 14**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం చట్రాపల్లి గ్రామంలో కొండచరియాలు విరుగుపడి నిర్వాసితులైన బాధిత కుటుంబాలను గూడెం కొత్త వీధి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కల రమేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించి నిర్వాసితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది.ప్రభుత్వం నిర్వాసితులను ఆదుకుంటుందని వారికి ధైర్యాన్ని చెప్పారు. మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు చట్రాపల్లి బాధితులకు సుమారు 7000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోత్తూరు కొండలరావు, యూనిట్ ఇన్చార్జీలు గంట నలినీ కృష్ణ, వడేలు పాండురాజు, లింగమూర్తి, సీనియర్ టిడిపి నాయకులు మొట్టడం రాజారావు,డి. చిట్టిబాబు, రామారావు, బోయిన రామారావు టిడిపి కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ పై రగ్గుల దుకాణం తొలగింపు

**అరకులోయ పెన్ పవర్ 14**

అరకులోయ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఫుట్పాత్లపై ఉన్న దుకాణాలను రెవిన్యూ అధికారులు, సిబ్బంది కలిసి తొలగించారు.గత కొద్ది రోజులు గా ఫుట్పాత్పై ఒరిస్సా ప్రాంతం నుంచి వచ్చి కొంత మంది రగ్గులు, స్వెటర్లు దుకాణాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు సాగించేవారు.ట్రాఫిక్ సమస్య ఏర్పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికుల గిరిజనులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో శనివారం తొలగించారు. పాదచారులు, వాహన చోదకులు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తున్నాయనే ఉద్దేశ్యంతో దుకాణాలను కూల్చివేశారు.ముందుగానే ముందస్తు రెండు, మూడుసార్లు నోటీసులు జారీ చేసిన దుకాణాలు తీయకపోవడంతో శనివారం పూర్తిగా తొలగించారు.



# చట్రాపల్లి గిరిజనులకు ప్రభుత్వం అండ ఉంటుంది

### బియ్యం,నిత్యావసర వస్తులతో పాటు బట్టలు పంపిణి -మాజీ మంత్రి మాణికుమారి, రాష్ట్ర నాయకులు రమేష్, సుబ్బారావు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 14**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో చట్రాపల్లి గ్రామంలో కొండచరియలు విరిగిపడడంతో ఇళ్లు, పశు సంపద,ఆస్తులు నష్టపోయిన గిరిజనులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి మత్యారాస మణికుమారి,రాష్ట్ర కార్యదర్శిలు కిల్లు రమేష్ నాయుడు,కొట్టగుల్లి సుబ్బారావు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు అన్నారు.శనివారం కార్యకర్తలతో కలిసి చట్రాపల్లి గ్రామాన్ని పరామర్శించించారు.పునరావాస కేంద్రాల్లో ఉన్న చట్రాపల్లి గిరిజన 37 కుటుంబలకు 5కేజీల బియ్యం, పప్పుదాన్యాలు, నూనె, నిత్యావసర వస్తువులు, బట్టలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్రాపల్లి గ్రామంపై కొండచరియలు విరుచుకుపడడం చాలా బాధాకరమన్నారు.ఓ మహిళ మృతి చెందడం, ముగ్గురు తీవ్రంగా గాయపడడం బాధాకరమైనా విషయమన్నారు.చాట్రాపల్లి గ్రామస్తులకు ప్రభుత్వం అన్నివిధాలగా సహాయ సహకారాలు,గ్రామంలో ప్రతి కుటుంబానికి పక్కా గృహం నిర్మించలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు.అధిక వర్షాలకు ధ్వంసమైన రహదారులు పునరుద్దరించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.చట్రాపల్లి గిరిజనులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీలేరు- జీకేవీధి ప్రధాన రహదారి పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కొండకు దిగువన ఇళ్లు నిర్మించుకోవడం వల్ల పెను ప్రమాదం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రమాదంలేని స్థలాన్ని కేటాహించాలని జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కొయ్యురు మండల అధ్యక్షులు గిలిసింగి సత్య నారాయణ, కొర్ర బలరాం,ముక్కల మహేష్, కోర్రు రామూర్తి,సోమేలి రమణ మూర్తి, సన్యాసి రావు, ముక్కల కళ్యాణి, వెంకట లక్ష్మి, గంగరాజు,దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఎమ్మెల్యే అవసరం కూటమికి లేదు..!


### ప్రజలను మభ్య పెట్టేందుకే తప్పుడు ఆరోపణలు- టిడిపి నేతలు



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 14**

164 మంది ఎమ్మెల్యేలు ఉన్న కూటమి ప్రభుత్వానికి పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును కొనుగోలు చేసే అవసరమేమి ఉంటుందని మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు.నియోజకవర్గ మహిళా కార్యదర్శి గర్రెంగి రాజేశ్వరి. మండల మహిళా నాయకురాలు కినిబిరి వరలక్ష్మి. నియోజవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి ఏలూరు రత్నం ప్రశ్నించారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ -కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కుటమి పెద్దలు దగ్గరకు వెళ్లి టిడిపిలో జాయిన్ అవ్వడానికి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు చర్చలు జరిపిన విషయం వాస్తవం కాదా? అని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే పదవి కి రాజీనామా చేసి అప్పుడు రావాలని కూటమి పెద్దలు చెప్పారా, లేదా? అనే విషయం ఎమ్మెల్యే విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి ఈశ్వరిని విమర్శించే అర్హత ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు లేదన్నారు. నియోజకవర్గం లో బలమైన వ్యక్తి కూటమి ప్రభుత్వానికి ఉండగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును కొనుక్కునే అవసరం టిడిపికి లేదన్నారు.ఏజెన్సీ మొత్తం వైసిపి పార్టీకే అండగా ఉంటే, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐదు టిడిపి ఎలా కైవసం చేసుకుందని వారు ప్రశ్నించారు. పాడేరులో టికెట్ ముందుగా ప్రకటించి ఉంటే టిడిపి గెలిచి ఉండేదని వారన్నారు. ఈశ్వరి పార్టీ మారారని అంటున్నారు, మరి కొయ్యూరు వైసీపీ నాయకులు ఎన్ని పార్టీల నుంచి వైసీపీ పార్టీలోకి వలస వచ్చారో? ముందు అది తెలుసుకోవాలన్నారు.మండలంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించేది కూటమి ప్రభుత్వమే అని టిడిపి నేతలు ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా వినాయక చవితి ఉత్సవాల్లో భారీ అన్నసమరాధన





**గాజువాక : పెన్ పవర్ సెప్టెంబర్14**

పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం జివియంసి 87వ వార్డ్ పరిధిలో వినాయక చవితి నవరాత్రి మహోత్సవ సందర్భంగా భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొని భక్తులకు కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రసాదాన్ని పంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరి జీవితంలో అడ్డంకులు తొలగిపోవాలని అందరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు కె. తాతనాయుడు, రామారావు,కె. వెంకటరావు,శిరసపల్లి బాబురావు,కె. నరసింగరావు, మహిళలు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చట్రాపల్లి బాధితుల కోసం అరగడపల్లి గ్రామస్తుల చిరు సహాయం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 14**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సర్వం కోల్పోయి నిర్వాసితులైన గూడెం కొత్తవీధి మండలం గాలికొండ పంచాయితీ చట్రాపల్లి గ్రామస్తులకు మేము సైతం ఏమైనా సహాయం చేయాలి అనే సంకల్పంతో మండలంలో గల వంచుల పంచాయతీ అరగడా పల్లి గ్రామానికి చెందిన యువత ముందుకు వచ్చారు.వారు స్వచ్ఛందంగా నిధులను సమీకరించి చట్రాపల్లి నిర్వాసితులను శనివారం పరామర్శించి వారు వారికి తోచిన సహాయాన్ని అందించటం జరిగింది. చట్రాపల్లి బాధితులకు ధైర్యాన్ని చెప్పి నిత్యవసర సరుకులను, కొంత ఆర్థిక సహాయాన్ని అందించటం జరిగింది. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిర్వాసితులకు సహాయాన్ని చేసిన అరగడ పల్లి గ్రామస్తులను,యువతను పలువురు అభినందనలు తెలిపారు.



## నేడు ఏకాదశి సందర్భంగా

# తిరువీధి నిర్వహిస్తున్న అర్చకులు

### భక్తజనంతో పాల్గొన ఈవో శ్రీనివాసమూర్తి









**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 14**

శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం మాడవీధుల్లో శ్రీ గోవిందరాజు స్వామివారు ఉభయ దేవరులతో తిరువీధి సేవ అత్యంత వైభవంగా జరిపించారు. శ్రీ స్వామివారి సన్నిధిలో నేడు ఏకాదశి సందర్భంగా శనివారం సాయంకాలం 5:00 నుండి శ్రీ గోవిందరాజు స్వామి వారి ఉభయ దేవేరులను తిరువీధి సేవ ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో అర్చక స్వాములు వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో కోలాటాలతో అత్యంత వైభవంగా జరిగాయి. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి అమ్మ వారులను ముస్తాబు చేసి వాహనంపై అధిష్టింపజేసి సాయంత్రం సింహగిరి మాడవీధుల్లో స్వామివారిని ఊరేగింపు, ముందు కోలాటాల ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్థానాచార్యులు టిపి రాజగోపాల్ అర్చకులు రుత్వికులు పారాయణుకారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నెల గడవకముందే విశాఖలో కంటైనర్ టర్మినల్ రెండో ప్రమాదం

## అప్రమత్తమైన విశాఖ టెర్మినల్ త్వరితగతిన చర్యలు చేపట్టిన పోర్టు ఫైర్ సిబ్బంది. -తప్పిన అగ్ని ప్రమాదం

## పొగలు వ్యాప్తి చెందిన కంటైనర్ లోని ఒక బాక్స్ లో ఉన్న లిథియం బ్యాటరీలు దగ్ధం -ఘటన జరిగిన వెంటనే ఆరా తీసిన రాష్ట్ర ప్రభుత్వం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 14**

విశాఖపట్నం బీచ్ రోడ్ లో ఉన్న వీసీటీపీఎల్ లో జరిగిన లిథియం బ్యాటరీ కంటైనర్ లోడ్ ఘటనలో ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదని విశాఖ కంటైనర్ టెర్మినల్ పేర్కొంది. శనివారం మధ్యాహ్నం లిథియం బ్యాటరీ అన్ లోడ్ చేస్తున్న సమయంలో కంటైనర్ లోని ఒక బాక్స్ లో ఒక్కసారిగా పొగలు వ్యాపించడంతో సంబంధిత అధికారులు పోర్ట్ ఫైర్ విభాగాన్ని అప్రమత్తం చేసి, వెంటనే నియంత్రణ చర్యలు చేపట్టడంతో ప్రమాదం తప్పింది.. మొదట పొగ రావడంతో అప్రమత్తం అయిన సంబంధిత టెర్మినల్ సిబ్బంది ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు.. త్వరితగతిన పోర్టు ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో చర్యలు చేపట్ట డంతో ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. ఈ ఘటనతో ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టెర్మినల్ పేర్కొంది. చైనా నుండి కోల్ కతా వెళ్లాల్సిన కంటైనర్ లోడ్ గత నెల 28 న విశాఖకు చేరిందని సంబంధిత అధికారులు తెలిపారు. పోర్టు ఫైర్ సిబ్బంది శాయశక్తుల ప్రయత్నించి ప్రమాదం తప్పించా రని అధికారులు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీసి పోర్టు అధికారులను అడిగి వివరాలు తెలుసుకుంది.

# జీ.వీ.ఎం.సీ లో పలు అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

### నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి

**విశాఖ సిటి, పెన్ పవర్ సెప్టెంబర్ 13**

నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘం సభ్యులు విల్లూరి భాస్కరరావు, గొలగాని వీరరావు, పిసిని వరాహ లక్ష్మీనరసిం హం, గల్లా పోలిపల్లి, బొమ్మిడి రమణ, బల్ల శ్రీనివాసరావు, శరగడం రాజశేఖర్, నొల్లి నూక రత్న, లక్ష్మీబాయి పులి, పిళ్ళా మంగమ్మ లతో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 280 అంశాలుతో కూడిన అజెండాను పొందు పరచగా, అందులో 152 అంశాలు పై చర్చ జరిగిందని, విజయవాడ వరద సహాయక కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన గా వారు అందుబాటులో లేనందున చర్చ జరగగా 50 అంశాలును వాయిదా వేయడమై నదని, 102 అంశాలను సభ్యులు చర్చించి ఆమోదించారని, మిగిలిన 128 అంశాలు సమయాభావం వలన సెప్టెంబర్ 17వ తేదీ మంగళవారం నాటికి వాయిదా వేసి స్థాయి సంఘ సమావేశాన్ని మరలా నిర్వహించబ డునని చైర్ పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, జోనల్ కమిష నర్లు కె.కనకమహాలక్ష్మి, హేమావతి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, కార్యనిర్వాక ఇంజినీర్లు దిలీప్, రత్నాకర్, రెడ్డి చిరంజీవి, సహా యక వైద్యాధికారులు డాక్టర్ సునీల్ కుమార్, అప్పలనాయుడు, కృష్ణంరాజు, ప్రసాదరావు, బయాలజిస్ట్ సాంబమూర్తి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పి.పద్మజ, ఉప కార్యని ర్వహక ఇంజినీర్లు వంశీ క్రిష్ణ, భరణి కుమార్, శ్రీనివాస్, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నా రు.

# కాపులు అన్ని రంగాల్లో రాణించాలి

### భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**భీమిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 14**

కాపు కుల ఐక్యత కోసం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు అండగా ఉంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస . రావు హామీ ఇచ్చారు. బీచ్ రోడ్డు నొవాటల్ హోటల్ సమీపంలోని ఒక ఫంక్షన్ హాల్ లో జరిగిన అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సమా వేశంలో ఆయన మాట్లాడుతూ 10 వ తరగతి, ఇంటర్, ఐ.ఐ.టి, నీట్ తదితర పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇచ్చి ప్రోత్సహించడాన్ని అభినందించారు. కాపు యువతకు 5 శాతం రిజర్వేషన్, కాపు కార్పొరే షన్ లో టీచర్లకు డైరెక్టర్ పదవులు వంటి కోర్కెల పట్ల సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని రంగాల్లో కాపులు ఐక్యతతో అభ్యున్నతి సాధించాలని పిలుపునిచ్చారు. 20 వేల మంది కాపులున్న టీచర్స్ రాజకీయంగా కూడా ప్రభావం చూపించ గలరని పేర్కొన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచ కర్ల రమేష్ బాబు మాట్లాడుతూ రాజకీయంగా కాపులు బలోపేతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన భీమిలి ఇంచార్జీ పంచకర్ల సందీప్, 98 వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం, కాపు సామాజిక వర్గం రాష్ట్ర నాయకులు దాసరి రాము, దొరరాజు, కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

# దగ్గరుండి వీధి బలుపులు వేయించిన సర్పంచ్ కృష్ణవంశీ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 14**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీలో స్థానిక సర్పంచ్ పాంగి కృష్ణవంశీ పలు గ్రామాలలో పాడైపోయిన విద్యుత్తు దీపాలను తొలగించి వాటి స్థానంలో కొత్త వీధి విద్యుత్తులైట్లను దగ్గరుండి వేయించటం జరిగింది. ఇందులో భాగంగా శుక్రవారం చాపరాతిపాలెం తదితర గ్రామాలలో దగ్గరుండి వీధి బలుపులు వేయించారు.



# శ్రీదేవి భూదేవి సునీత శ్రీ శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయంలో భారీ అన్న సమారాధన





**గాజువాక: పెన్ పవర్ సెప్టెంబర్ 14**

జీవీఎంసీ పరిధి 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో భారీ అన్న సమారాధన ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ చైర్మన్ దొడ్డి రమణ ప్రారంభించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి శనివారం ఆలయ భక్తులకు స్థానిక నివాసులైన అందరికీ స్వామి వారి దర్శనార్థం వచ్చిన ప్రతి భక్తులకు అన్న సమారాధన నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది. స్వామివారి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని వెంకటేశ్వర స్వామిని కొలుద్దాము అని అన్నారు. రేపు అనగా ఆదివారం 15 -9 - 24 శ్రావణి నక్షత్రం స్వామివారి జన్మ నక్షత్రం పురస్కరించుకొని మహాభిషేకం జరుగుతుందని తెలియజేశారు. పూజా కార్యక్రమంలో పాల్గొనే భక్తులు స్వామి వారి అభిషేకం కొరకు ఎవరికి తోచిన వారికి అభిషేకం నిమిత్తం పండ్ల రసాలు పండ్లు, కాయలు అభిషేకంలో పాల్గొని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి వాస్తవ్యులు ఆడిట్ తిరుమల దేవి, పందూరి సత్యవతి, బి. ఉషారాణి, కోటి, . బొబ్బిలి స్వాతి, చిన్నమ్మలు, లక్ష్మమ్మ, బి భవాని, జి. పద్మావతి, పద్మావతి, టీ మంగమ్మ, పి. అరుణ లక్ష్మీకాంతం, ఈశ్వరమ్మ, కే సంతు, హిమజ, ఫీవర్ లక్ష్మి, చిట్టమ్మ, ఎస్ వెంకటలక్ష్మి, జరగడం సావిత్రమ్మ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే దేశం ముందడుగు

### దసరా ఉత్సవ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన గంటా





**భీమిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 14**

ఉన్నతాశయంతో మహిళలు నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ. చిల్డ్రన్స్ ఎరీనాలో మహావీర్ విశాఖపట్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవ్ ఎగ్జిబిషన్ ను శనివారం ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ మహిళా సాధికారతతో దేశం ముందడుగు వేస్తుందని చెప్పారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రియదర్శిని ఓల్టేజ్ హోం పునర్నిర్మాణానికి ఇవ్వాలని మంచి ఆలోచన చేయడం అభినందనీయమని పేర్కొ న్నారు. 260 మంది మహిళలు సభ్యులుగా ఉన్న ట్రస్ట్ ప్రతి ఏడాది నిర్వహించే ఎగ్జిబిషన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని దాతృత్వ కార్యక్రమా లకు వినియోగించడం ప్రశంసనీ యమన్నారు. మహిళలు తయారు చేసిన 60 కి పైగా వస్తువు లు, ఆహార ఉత్పత్తుల స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్ పర్సన్ సునీత రెకేచ, కార్యదర్శి దివ్య లల్వాని, ఫ్యాన్సీ జైన్, నిర్మల హిరావత్, సుభోద్ రెకేచ తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య నగర్ లో భక్తిశ్రద్ధలతో దీపారాధన

## వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి మహోత్సవాలు





**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 14**

తూర్పు నియోజకవర్గం 12వ వార్డు లీలాసుందరయ్యనగర్ లో శ్రీ వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దీర్వారాధన నిర్వహించారు. దీపారాధన మహిళలు,చిన్న పిల్లలు దీపారాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివపార్వతులు వినాయకుడు వివిధ ఆకృతులు తో పంచరంగుల వర్ణ చిత్రాల వివిధ ఆకృతుల దీపాలంకరణ తొ ఆప్రాంతం పండుగ వాతావరణం నెలకొంది. నిర్వాహకులు కార్యక్రమాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.బుధవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనునట్లు నిర్వాకం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి, లీలాసుందరయ్యనగర్ గ్రామ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, యడ్ల సత్యనారాయణ. గురజాపు వాసు, కంబె అప్పలరాజు, వివేక్ .సాయి, కార్తీక్, అనంత్, సూర్య, తరుణ్,కొండలరావు మరియు శ్రీ రోజా పెదలక్ష్మి . హారికఅధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న.. పచ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు



**గోపాలపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 14**

శ్రీ వరసిద్ధి వినాయకచవితి మహోత్సవాలు శుభ సందర్భముగా గోపాలపట్నం యంగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పెతకం శెట్టి గణబాబు హాజరయ్యారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గన్నబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు స్థానిక ప్రజలు పలువురు పాల్గొన్నారు.

# అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించిన.. డీకే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్





**గోపాలపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 14**

జీవీఎంసీ 89వ వార్డు, కొత్తపాలెం మనస్టర్ బాయ్స్, అలాగే అదర్శ్ నగర్ భారత్ జస్వంత్ తేజబుల్లి యూత్ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధ వినాయక మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీకే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్ హాజరయ్యారు. ముందుగా వినాయకులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం దొడ్డి కిరణ్ చేతుల మీదుగా 2వేలు మందికి అన్నసంతర్పణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణి దేవుడుబాబు, గౌరి వెంకటేష్, ప్రసాద్, కర్రి గౌరీ, యూత్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# ప్రేమ సమాజంలో అన్న సమారాధన, వృద్ధులకు వస్త్రములు పంపిణీ

### దక్షిణ ఎమ్మెల్యే వంశి కృష్ణా శ్రీనివాస్





**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 14**

పూర్ణ మార్కెట్ వర్క్ సంఘం కార్యదర్శి గంగాడ గోవింద్ ఆధ్వర్యంలో వినాయక మహోత్సవాలు పురస్కరించుకొని ప్రేమ సమాజంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు అనంతరం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా వృద్ధులకు చీరలు వస్త్రాలు ,పళ్ళు, స్వీట్స్ ను అందజేసి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రేమ సమాజంలో మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన గోవిందుని అభినందించారు. అదేవిధంగా మరింత మంది ముందుకు వచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు .కార్యక్రమంలో స్థానిక నేతలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌కి కేంద్ర సహకారం ఉంటుంది ఎం.పీ.భరత్

### కార్మికులు కష్టపడి ఉత్పత్తిని అందించాలి
### మరో రెండు వారాల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం ఏదో ఒక సహకారాన్ని అందిస్తుందని విశాఖ ఎంపీ భరత్ అన్నారు...





**విశాఖ సిటీ,పెన్ పవర్, అక్టోబర్ 14**

స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణను వ్యతిరేకిస్తూ కూర్మాన్నపాలెంలో చేస్తున్న స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల నిరసన శిభిరం కి ఎం.పీ భరత్, టీ.డీ.పీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు పాల్గొని కార్మికులతో మాట్లాడారు.స్టీల్ ప్లాంట్ సమస్యలపై ఢీల్లీలో కేంద్ర మంత్రులతో చర్చిం చాని, కేంద్ర ఉక్కు మంత్రి స్టీల్ ప్లాంట్ పై సానుకూలంగా ఉన్నారాన్ని, స్టీల్ ప్లాంట్ లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని మరో పది రోజులలో స్టీల్ ప్లాంట్ కు సహకారం అందుతుందని అన్నారు.పల్లా కామెంట్స్ :స్టీల్ ప్లాంట్ సమస్య తన సమస్యఅని, ముఖ్యమం త్రి నేరుగా డిల్లీలో సమస్య పరిష్కారం కోసం చర్చిస్తున్నారని అన్నారు.. కేంద్ర ఆర్ధిక మంత్రి నిర్మల సీతారాం స్టీల్ ప్లాంట్ కు తప్పకుండా కేంద్రం నుండి సహకారం వుంటుందని అన్నా రు. ఐతే కేంద్రం నుండి ఉక్కు కార్మికులు కష్టించి ప్లాంట్ ను లాభాల బాటలో తీసుకొని వెళ్ళాలని కోరారు. కేంద్రం సహకారాన్ని అందిస్తే కార్మికులు కష్టించి లాభాల బాటలోకి తీసుకొని వెళ్తామని, స్టీల్ ప్లాంట్ లో వుండే సి.ఎం.డీ కేవలం స్టీల్ ప్లాంట్ ను నష్టాల భాటలో తీసుకొ నివేళ్కేందుకే పని చేస్తున్నారని, పని చేస్తున్నా కార్మికులను సక్రమంగా పనిచేతినివ్వడం లేదని ఎంపీ భరత్ కు తెలియచేశారు. కొత్తగా వచ్చే సీ.ఎం.డీ సక్రమంగా స్టీల్ పరిరక్షణ కోసం పనిచే సే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, గండి బాబ్జీ కార్మిక నేతలు, కార్మికులు పాల్గున్నారు.

## లిటిల్ సోల్జర్స్ బాలాజీ నగర్ యూత్ ఆధ్వర్యంలో అన్న సమారాధన



**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 14**

11వ వార్డు లో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవాలు సందర్భంగా గాంధీ నగర్.బాలాజీ నగర్ యూత్ అసోసియేషన్.అంబేద్కర్ నగర్ లో లిటిల్ సోల్జర్స్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.గత ఏడు రోజులుగా వినాయక సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు వస్తున్నారు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూటమి పార్టీ నాయకులు 11 వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు,పేపర్ నాయుడు,12వ ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు. మూది అప్పారావు.మధుపాడ సన్యాసిరావు.రంగాల మంగరాజు,సింహాద్రి శేఖర్, ఉమ్మడి అప్పలరాజు.చిన్న, కొల్లి ఎర్రాజీ రావు,రావాడ జయ,చందక లలిత తదితరులు పాల్గొన్నారు,

## అత్యంత వైభవంగా మొదలైన స్వామివారి పవిత్రోత్సవాలు





**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 14**

ప్రముఖ పుణ్యక్షేత్రము సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో అత్యంత వైభవంగా మొదలైన పవిత్రోత్సవాలు ఆలయ కార్యనిర్వహణాధికారి సింగాల శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో స్థానాచార్యులు డాక్టర్ టీపి రాజగోపాల్, ప్రధానార్చకులు శ్రీనివాస్ ఆచార్యులు, వైదిక సిబ్బంది వేద పండితులు, నాదస్వర వేద మంత్రాలు నడుమ శనివారం రెండవ రోజు పవిత్రోత్సవాల్లో భాగంగా ఉదయం -పవిత్రాదివాసం, చక్రాబ్జమండలరచనం, ఆవాహనం, పవిత్రప్రతిష్ట, జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి సింగల శ్రీనివాసమూర్తి దంపతులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కు తుఫాన్ వల్ల ఏర్పడ్డ నష్టాన్ని వివరించిన సర్పంచ్









**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 14**

ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన దారకొండ పంచాయతీలో ఏర్పడిన తీవ్ర నష్టాన్ని పర్యటనకు వచ్చిన సబ్ కలెక్టర్కు స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు, ఎంపీటీసీ మాడి రామన్న వివరించారు. దారకొండ పంచాయతీలో నిమ్మచెట్టు వీధి,గంగవరం, అగ్రహారం, కమ్మరి తోట చోడిరాయి గ్రామాలలో తుఫాన్ కారణంగా ధ్వంసమైన బ్రిడ్జిలను, పంట పొలాలను జిల్లా సబ్ కలెక్టర్కు చూపించారు. ప్రతి గ్రామంలో ప్రజలు తాగటానికి నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అలాగే గుమ్మిరేవుల పంచాయతీ నుండి రాజమండ్రి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో చోడురాయ్ మాదిగ మల్లు గ్రామాల్లో బ్రిడ్జిలు పోవడం వలన సుమారు 130 గ్రామాలకు నిత్యవసర సరుకులు తెచ్చుకోవడానికి, అలాగే అత్యవసర అనారోగ్య ఇబ్బందులు వచ్చినా దారకొండ రావడానికి వీలు లేకుండా పోయిందని వివరించారు. వేగవంతంగా రోడ్లు బ్రిడ్జిలు నిర్మించి రవాణా ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల చంద్రిక, సుంకరి విష్ణుమూర్తి, మల్లు దొర, గుమ్మిరేవుల సర్పంచ్ ముర్ల కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ దుర్గా ప్రసాద్‌కు జాతీయ అవార్డు

### బెంగళూరులో సోమలరాజు ఫౌండేషన్ అందజేత






**విశాఖ సిటీ, పెన్ పవర్, అక్టోబర్ 14. :**

విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు దుర్గా ప్రసాద్‌కు జాతీయ స్థాయిలో ఓ అవార్డు దక్కింది. భారత సేవా రత్నం పేరిట సోమల రాజు ఫౌండేషన్ ఓ పురస్కారాన్ని ప్రకటించగా దుర్గా ప్రసాద్ ఎంపికయ్యారు. బెంగళూరులోని జక్కూరులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సముదాయ భవన్‌లో శనివారం నిర్వహించిన ఆ సంస్థ 12వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా దుర్గా ప్రసాద్‌కు ఈ అవార్డును అందజేశారు. వివిధ రంగాల్లో నిష్ణాతులు, సమాజ సేవకుల్ని జాతీయ స్థాయి అవార్డులతో అతిథులచే సత్కరించిట్టు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివ రాజు తెలిపారు. విశాఖలోని విక్టరీ మీడియా రీజినల్ కో%తత%ఆర్డినేటర్‌గా పని చేస్తున్న దుర్గా ప్రసాద్‌కు 'భారత సేవా రత్న' అవార్డును అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఓ జర్నలిస్టుగా ఈ సమాజానికి చేస్తున్న సర్వీస్‌తో పాటు, తాను చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల్ని గుర్తించి ఇంతటి గొప్ప అవార్డుతో సత్కరించిన సోమరాజు ఫౌండేషన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సీతారాం ఏచూరి చిత్రపటానికి ఘన నివాళులర్పించిన సిఐటియు నేతలు

### ఆయన మరణం దేశానికి తీరని లోటు -సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 14.**

రాజకీయవేత్తగా తనదైన శైలిలో ప్రజాసమస్యల పక్షాన నిలబడి పోరాడిన సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారం ఏచూరి కన్ను మూసిన విషయం తెలిసిందే. ఆయన చిత్రపటానికి మండల సిఐటియు కార్యదర్శి కొర్ర శంకర్ రావు ఆధ్వర్యంలో సిఐటియు నేతలు, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల ఐసిడిఎస్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు మాట్లాడుతూ సీతారం ఏచూరి 1974 సంవత్సరంలో ఎస్ఎఫ్ఐ యూనియన్ నాయకునిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని, తదనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) లో సభ్యునిగా చేరారన్నారు. జేఎన్ యూ విద్యార్థి నాయకునిగా మూడుసార్లు ఎన్నికయ్యారని, అఖిలభారత ఎస్ఎఫ్ఐ సంయుక్త కార్యదర్శిగా, అధ్యక్షునిగా పనిచేశారని, అంచేలంచెలుగా ఎదిగి సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి అయ్యారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో కేంద్ర కార్యవర్గంలో పోలిట్ బ్యూరోలో చోటు దక్కడమే కాకుండా, 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారని అన్నారు. పార్లమెంటు దృష్టికి ఎన్నో సమస్యలు తీసుకురావడంతో పాటు వాటిపై ప్రశ్నలు సంధించిన రాజ్యసభ సభ్యునిగా ఏచూరి గుర్తింపు పొందారన్నారు. కార్మిక, కర్షక, కష్టజీవులకు అండగా నిలబడి నిత్యం శ్రమ జీవుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహా ధన్యజీవి అన్నారు. అలాగే విద్యార్థిదశ నుండి ప్రజా ఉద్యమబాట పట్టిన పోరాట ధీరుడని, ఆయన మరణం భారతదేశ శ్రమ జీవులందరికీ తీరని లోటని వ్యాఖ్యానించారు. 2005 నుండి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా చట్టసభలో ప్రజా సమస్యలపై గొంతు విప్పి వినిపించిన కామ్రేడ్ సీతారాం ఏచూరి రాజ్యసభలో అడుగుపెట్టి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడారన్నారు. సోషలిస్టు భావాలు కలిగి విద్యార్థి సంఘా నాయకుడిగా, విద్య వేత్తగా తనదైన శైలిలో ప్రజల పక్షాన నిలబడి పోరాడరని, ఆయన లేని లోటు ఈ దేశ రాజకీయాల్లో ఎవరు పూడ్చలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ మండల నాయకురాలు ఆర్ పార్వతి, బి సత్యవతి, ఆర్ దేవి, బి మౌలమ్మ, ఎస్ ఈశ్వరి పాల్గొన్నారు.

## తేనెటీగల దాడిలో సుజనకోట సర్పంచ్ రమేష్, టీచర్ రాజుకు తీవ్ర గాయాలు

### పలువురికి స్వల్ప గాయాలు - ఆసుపత్రికి తరలింపు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 14**

మండలంలో గల సుజనకోట గ్రామంలో శనివారం స్మశాన వాటికలో మృతి చెందిన వృదురాలిని అంత్యక్రియలు నిర్వహిస్తుండగా ఆకస్మాత్తుగా తేనెటీగలు దాడి చేయడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి ప్రత్యేక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. శనివారం సుజనకోట గ్రామానికి చెందిన వెంగడ గాసమ్మ అనే వృద్ధురాలి మృతి చెందింది. దీంతో దహన సంస్కారాలు నిర్వహించేందుకు సమీపంలోని స్మశానవాటికలో కుటుంబ సభ్యులు, వారి బంధువులు, అభిమానులు హాజరయ్యారు. ఈ క్రమంలో ఒక్కసారిగా తేనెటీగలు ఆకస్మికంగా హాల్ చల్ చేయడంతో వారందరూ పరుగులు తీశారు. అప్పటికే అంత్యక్రియలకు హాజరైన స్థానిక సర్పంచ్ వి.రమేష్, అదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఎస్ రాజు, సచివాలయ ఉద్యోగి ఎస్.దేవేంద్రుడు కు దాడి చేశాయి. ఈ దాడిలో సర్పంచ్ రమేష్ కు తీవ్రగాయాలయ్యాయి. మిగిలిన వారికి స్వల్పగాయలు కావడంతో స్థానికులు హుటాహుటిన ముంచింగిపుట్టు సిహెచ్సికి తరలించారు. వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్య సిబ్బంది తెలిపారు.

## పనసలపాడు గ్రామస్తుల చైతన్యం...!

### ఇసుక అక్రమరవాణాను అడ్డగించిన వైనం

**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 14:**

మండలంలోని ఎం.మాకవరం పంచాయతీ పరిధిలో ఉన్న పనసలపాడు గ్రామస్తుల్లో చైతన్యం వెల్లివిరిసింది. గ్రామ శివారులలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను గ్రామస్తులందరూ అడ్డుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. మండలంలో ఇటీవల కాలంలో రత్నంపేట, ఆడాకుల తదితర గ్రామాల్లో కొందరు ఇసుకాసురులు విచ్చలవిడిగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో షెడ్యూలు ప్రాంతంలో ఉన్న ఇసుకను మైదాన ప్రాంతాలకు తరలిస్తూ, లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటూ,



ప్రభుత్వానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. అయితే ఇసుకను కాపాడాల్సిన అధికారులే ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈక్రమంలో పనసలపాడు గ్రామ శివారులలో కొందరు అక్రమార్కులు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వార్డు సభ్యురాలు చీమల వరలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం గ్రామస్తులందరూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను అడ్డుకున్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. ఈమేరకు స్పందించిన వీఆర్వో మరియమ్మ ఘటనా స్థలానికి చేరుకుని ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నారు.

## మూలగరువు గ్రామాన్ని సందర్శించిన సర్పంచ్ సుభద్ర





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 14**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం మూలగరువు గ్రామాన్ని స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, ఎంపీటీసీ రాజులమ్మ సందర్శిం చారు. భారీ వర్షాలు కారణంగా గ్రామంలో కొండచరియలు విరిగిపడి గ్రామంలో సంభవించిన నష్టాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు.ఐదు ఇండ్లు కొట్టుకు పోవటం జరిగిందని ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించటానికి కృషి చేయాలని గ్రామస్తులు సర్పంచును ఎంపీటీసీని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూలగరువు నిర్వాసితులకు నిత్యవసర సామాగ్రీ పంపిణీ

### కలెక్టర్ ఆదేశాల మేరకు పంపిణీ చేసిన తహసీల్దార్







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్14**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి నష్టపోయిన మూలగరువు నిర్వాసితులకు జిల్లా కలెక్టరు ఏఎస్ దినేష్ కుమార్ అదేశాల మేరకు శనివారం మూలగరువు గ్రామానికి వెళ్లి గ్రామంలో పదిహేను కుటుంబాలకు కూరగాయలు,నిత్యవసర సరుకులు తహాసీల్దార్ కుమారస్వామి నిర్వాసితులకు అందజేశారు.ఈ సందర్భంగా తహాసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో ఐదు ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని మరికొన్ని పాక్షికంగా దెబ్బ తిన్నాయని తెలిపారు.బాధితులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒకొక్క కుటుం బానికి ఇరవై ఐదు కేజీల బియ్యం,కూరగాయలు, దుస్తులు, దుప్పట్లు,నిత్యవసర సరుకులు,వంట సామాగ్రి పంపిణీ చేసామన్నారు. గ్రామంలో త్రాగునీరుకు ఇబ్బందులేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ సూరిబాబు,ఆర్ఐ మహదేవ్,వీఆర్వో సత్యనారాయణ,వీఆర్ఏ సూర్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కలి రమేష్,పొత్తూరు కొండ లరావు, వడేలు పాండురాజు,మొట్టడం రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్ట్ పోరాటయోధుడు సీతారాం ఏచూరి

## అంచలంచలుగా ఎదిగిన కమ్యూనిస్టు కిరణం -తన భౌతికాయాన్ని ప్రజాసేవకు అంకితమిచ్చిన నిస్వార్థ ప్రజాసేవకుడు

## ఆయన లేని లోటు తీర్చలేనిది -నివాళులర్పించిన వివిధ ప్రజా సంఘాల నాయకులు

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 14**

సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరు కు శనివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం లో సిఐటియు ,యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు సిఐటియు నాయకులు టీ ఆవులయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం సత్యనారాయణ రెడ్డి యుటిఎఫ్ నాయకులు కె సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన వివిధ ఉద్యమాలకు సీతారం ఏచూరి నాయకత్వం వహించారని, అనేక కమ్యూనిస్టు దేశాల నాయకులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో అన్యోన్యంగా ఉండే వ్యక్తి సీతారాం ఏచూరి యని అన్నారు. సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటని వారికి యుటిఎఫ్ ప్రజాసంఘాల తరఫున ప్రగడ సానుభూతి సంతాపం తెలుపుతున్నామని అన్నారు. సిఐటియు నాయకులు టీ ఆవులయ్య మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండి అంచలంచెలుగా పోలిట్ బ్యూరో సభ్యుడిగా ,పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా జె ఎన్ యు యూనివర్సిటీ విద్యార్థి సంఘం



అధ్యక్షుడిగా అనేక హోదాలో పనిచేసే 2017 సంవత్సరంలో ఉత్తమ పార్లమెంటు అవార్డు అందుకున్న వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారానే కామ్రేడ్ సీతారాం ఏచూరి కి ఘనమైన నివాళి అర్పించిన వాళ్ళమవుతామని రాబోయే రోజులలో ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం జరగాలని అన్నారు. ఈ సంతాప



సభలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ముఠా కార్మిక సంఘం నాయకులు పి శ్రీనివాసులు స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.కె సమీరా సిపిఎం పార్టీ సభ్యులు బి పూర్ణ డి మూర్తి అల్లం రంగస్వామి ఎస్ఎఫ్ఐ నాయకులు బి ఈశ్వర్ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు జి ఇశ్రాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు లక్ష రూపాయలు విరాళం అందించిన ఆదర్శ విద్యాసంస్థల అధినేత



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 14**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని శనివారంనాడు ఆదర్శ విద్యాసంస్థల అధినేత బుడతా తిమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయవాడ వరద బాధితులకు తన వంతు సహకారంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయలను చెక్కు ను అందచేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, తిమ్మయ్య కు ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, బీసీ నాయకులు బైలడుగు బాలయ్య యాదవ్, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, దుత్తా బాలీశ్వరయ్య, బిల్లా రమేష్, ఎం. చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నేడే ఉచిత మెగా వైద్య శిబిరం

## డాక్టర్ బ్రహ్మ నంద రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 14**

డాక్టర్ బ్రహ్మనందరెడ్డి' ఒంగోలు కిమ్స్ హస్పెటల్ వారి సౌజన్యం తో ఆదివారం. స్థానిక విశ్వభారతి పాఠశాల లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంటవరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ బ్రహ్మనందరెడ్డి తెలిపారు ఈ వైద్య శిబిరం లో బిపి' షుగర్ 'ట్యూడి ఎకో' 'ఈ సి జి' పరీక్షలు ఉచితంగా చేసి అవసరం అయితే ఉచితంగా మందులు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈవైద్య శిభిరంలో షుగర్ వైద్య నిపుణులు ఎన్ బ్రహ్మనంద రెడ్డి స్త్రీల వైద్య నిపుణులు ఎం గాయత్రి ' లివర్ –ప్రేగు వైద్యులు డాక్టర్ వి అశోక్ కుమార్ ' గుండె వైద్య నిపుణులు డాక్టర్ చల్లా కపిల్ కార్తికేయ రెడ్డి కంటి వైద్యులు డాక్టర్ వై సౌమ్య రెడ్డి ' కీళ్ళ వ్యాధులు డాక్టర్ ఐ వెంకటేశ్వర రెడ్డి ' డాక్టర్ బివి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొననున్నారని తెలిపారు ఈవైద్య శిబిరాన్ని గిద్దలూరు ' పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని మాచే నిర్వహించే వైద్య సేవలను పొందాలని డాక్టర్ బ్రహ్మ నంద రెడ్డి కోరారు కోరారు గతంలో కూడా గిద్దలూరు 'పరిసర గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిచామన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యం లక్ష్యం గా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

## అన్న క్యాంటీన్ కు లక్ష రూపాయలు విరాళం అందించిన బీజేపీ నేత నాగేశ్వరరావు గ్రూప్స్ ఆఫ్ ఆయుర్వేదిక్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆకుల నాగేష్



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 14**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని శనివారం బీజేపీ నాయకులు నాగేశ్వరరావు గ్రూప్స్ ఆఫ్ ఆయుర్వేదిక్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆకుల నాగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిద్దలూరు పట్టణంలో ప్రారంభించనున్న "అన్న క్యాంటీన్" నిర్వహణకు తన వంతు సహకారంగా లక్ష రూపాయలు చెక్కు ను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి బీజేపీ నాయకుడు నాగేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బుడతా మధుసూదన్, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, రాచర్ల మండల అధ్యక్షులు కటికే యోగానంద్, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, బైలడుగు బాలయ్య, దుత్తా బాల ఈశ్వరయ్య, మరియు పలువురు బీజేపీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# సిపిఎం నేత సీతారాం ఏచూరికి ఘన నివాళి



**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 14**

పోలినేనిపాలెం గ్రామంలో కార్మికవర్గ పక్షపాతి, పేద ప్రజల ఆశాజ్యోతి సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ శనివారం జరిగింది. కామ్రేడ్ ఏచూరి చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి మాదాల రమణయ్య పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సభ లో సిపిఎం మండల ఇన్చార్జి జీవీబీ కుమార్ మాట్లాడుతూ దోపిడీకి గురయ్యే ప్రజల సంక్షేమానికి కట్టుబడిన నేత సీతారాం ఏచూరి అని ఆయన అన్నారు. విద్యార్థి నాయకుడిగా, పార్లమెంటు సభ్యుడుగా, అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా మూడు దశాబ్దాల పాటు పార్లమెంట్ లో, ప్రజాపక్షంలో కార్మిక వర్గం,అనగారిన వర్గాలు, పేద ప్రజలు, రైతాంగం సమస్యల పైన తన గళాన్ని సమర్థవంతంగా వినిపించారని తెలిపారు. కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను, అవినీతి కుంభకోణాలను వెలికి తీయటంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. తన జీవితాంతం సోషలిజం విలువలు ఆదర్శాలకే ఆయన కట్టుబడ్డారని తెలిపారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా, జాతీయంగా, అంతర్జాతీయంగా సోషలిజాన్ని పరిరక్షించేందుకు సైద్ధాంతిక పోరాటాన్ని నిర్వహించేందుకు ఆయన నాయకత్వం వహించారని పేర్కొన్నారు. వివిధ భాషలలో ఆయనఅద్భుతంగా మాట్లాడేవారని పేర్కొన్నారు. మేధావులతో ఎలా మాట్లాడుతారో, సామాన్య ప్రజలు, కార్మికులతో అలా మాట్లాడటం ఆయన సొంతమని పేర్కొన్నారు. ఏచూరి మార్గాన్ని అనుసరించి,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లటమే ఆయనకి ఇచ్చే ఘనమైన నివాళిఅని అన్నారు. ఈ కార్యక్రమంలొ క మాదాల రమణయ్య, పోకూరు శాఖ కార్యదర్శి దువ్వూరి జాన్, తో పాటు గ్రామస్తులు మానికొండ రమణయ్య, దేగా మాలకొండయ్య,దేవరాల నరసింహారావు,చింతలపూడి శీను, వీరభద్రుని వెంకట నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# షాలెం రాజు దాతృత్వం



**అమృతలూరు (భట్టిప్రోలు),పెన్ పవర్ సెప్టెంబర్ 14**

అమృతలూరు మండలం మూల్పూరు గ్రామంలో గాదె పోగు నాగేంద్ర కుమారుడు గాదెపోగు విక్రమ్ శనివారం ఉదయం మరణించడం జరిగింది.ఆవార్త విన్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెంరాజు వెంటనే స్పందించి మృతుని ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని మట్టి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు షాలేం రాజు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెరవలి మస్తాన్,పులివర్తి ఏసోబు,కూచిపూడి చంటి,రాఘవులు మరియు గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కోలాహలంగా విఘ్నేశ్వరుని నిమజ్జనం

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 14**

వినాయక చవితి పర్వదినం సందర్భంగా గత ఏడవ తేదీన భట్టిప్రోలు మండలం లోని వెల్లటూరులో గ్రామ దేవత శ్రీ కట్లమ్మ తల్లి గుడి ఆవరణలో భజన మండలి మహిళా సభ్యులు వినాయకుని విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేశారు.గత ఎనిమిది రోజులుగా విఘ్నేశ్వరునికి ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలను దేవాలయ అర్చకులు క్రోవి రామకృష్ణ పూజలు జరిపారు.ఎనిమిది రోజుల పూజల సందర్భంగా వినాయక విగ్రహం వద్ద ఉంచిన లడ్డులను కమిటీ సభ్యులు పాట నిర్వహించారు.2 కేజీల లడ్డును కోగంటి రామారావు రూ 10,116 లకు,5 కిలోల లడ్డును కట్లమ్మ తల్లి భజన మండలి రూ 7600లకు,మరో5 కేజీల లడ్డును వాకా సీతారామయ్య రూ 5616 లకు,11 కిలోల లడ్డును పమిడిముక్కల శ్రీరాములు రూ 20616లకు పాట పాడి దక్కించుకున్నారు. స్వామివారి నిమజ్జన కార్యక్రమం సందర్భంగా దేవాలయ ఆవరణలో మార్తి శివ 500 మందికి అన్న



సమారాధన నిర్వహించారు. అమ్మవారి కోవెల నుండి విఘ్నేశ్వరుని విగ్రహాన్ని ప్రత్యేక వాహనంపై ఉంచి మేళ తాళాలతో,భాజా భజంత్రీలతో పురవీధుల్లో ఊరేగించి వెల్లటూరు సమీపంలో ఉన్న బ్యాంక్ కెనాల్ లో నిమజ్జనం గావించారు.ఈ కార్యక్రమాలను కాట్రగడ్డ గోపాల్, సుంకర ధర్మా, కాట్రగడ్డ బాబు,విన్,చవ్వాకుల అనిల్ కుమార్, చవ్వాకుల శివకుమార్,వీరంకి నాగరాజు,మహిళా భక్తులు పర్యవేక్షించారు.

# సీనియర్ దస్తావేజు లేఖరి సుబ్బరామయ్య మృతి

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 14**



గిద్దలూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద భూములు ఇండ్లు క్రవిక్రయాల సమయంలో దస్తావేజులు వ్రాసే సీనియర్ దస్తావేజు లేఖరి కోరే సుబ్బారామయ్య శనివారంనాడు మృతిచెందారు . గత కొంతకాలంగా పక్ష వాత తోబాధ పడుతూ శనివారం తుదిశ్వాస విడిచారు సుబ్బారామయ్య స్వగ్రామం రాచర్ల మండలం అన్నం పల్లే . ఈయన సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద కొన్నేళ్లుగా దస్తవేజు లేఖరిగా దస్తావేజులు వ్రాస్తూ అందరిమన్ననలు పొందుతున్నారు ఆయన మరణ వార్త తెలియగానే దస్తావేజు లేఖరులు కార్యాలయం సిబ్బంది ఆయన స్వగ్రామమైన అన్నం పల్లెకు వెళ్లి సుబ్బారామయ్య పార్థివ దేహం పై పుష్ప గుచ్చాలనుచి ఘనంగా నివాళులర్పించి కుటుంభ సభ్యుల నోదార్చి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.


# పౌష్టికాహారముతోనే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది



**దొనకొండ సెప్టెంబర్ 14 పెన్ పవర్**

మండల కేంద్రంలోని బేతాలపురంలో శనివారం పౌష్టికార మాస ఉత్సవాల భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరి గా తీసుకోవాలి పౌష్టికాహారం తీసుకురావడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె తెలిపారు. రాగులు, సజ్జలు, జొన్నలు, చిరుధాన్యాలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని కోరారు. అటువంటి పౌష్టికాహారమును ఆహారంలో తీసుకోవడం వల్ల రక్తహీనత పౌష్టికాహార లోపాన్ని నిరోధించవచ్చు అని తెలిపారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు లాంటివి మెత్తగా చేసి పిల్లలకు పెట్టడం ద్వారా ఆరోగ్యానికి మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పి. ఝాన్సీ, ఈ. మేరీ, ఆయా నాగేంద్ర గర్భిణీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో గిద్దలూరు విద్యార్థి పై కత్తితో దాడి



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 14**

గిద్దలూరు కు చెందిన లోకేష్ అనే విద్యార్థి తిరుపతిలో ఎం బీ యూ యూనివర్సిటీలో చదువుతున్నాడు . శనివారం లోకేష్ సినిమాకు వెళ్ళగా థియేటర్లో కార్తీక్ అనే యువకుడు కత్తి దాడి చేశారని తెలిసింది. దాడి అనంతరం కార్తీక్ తో పాటు మరో యువతి కావ్య పరారు య్యారని పోలీసుల సమాచారం ఈ దాడికి ప్రేమ వ్యవహారమే కారణం అని అని పోలీసులు అనుమానిస్తున్నారు. కార్తీక్, కావ్య, ఇద్దరూ సూళ్లూరుపేట చెందినవారుగా పోలీసులు గుర్తించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.

# గురుబ్రహ్మ అవార్డును అందుకున్న మురళీమోహన్

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 14**

భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గుర్రం మురళీమోహన్ "గురుబ్రహ్మ" అవార్డును శనివారం అందుకున్నారని ఏపీ ఎస్ ఎస్ టి ఎఫ్ ఫొరం సభ్యులు డి శ్రీనివాసరావు వీరబాబు నాగమల్లేశ్వరరావులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా కాకినాడలో సూర్య కళామందిర్ నందు సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం రవి కుమార్,అలీమ్ షరీఫ్ మహమ్మద్ చేతుల మీదుగా గురుబ్రహ్మ అవార్డును గుర్రం మురళీమోహన్ కు అందించడం జరిగిందన్నారు. మురళీమోహన్ ఏపీ సి పి ఎస్ సి ఏ



బాపట్ల జిల్లా అధ్యక్షునిగా, ఒకవైపు ఉపాధ్యాయునిగా, సంఘ నాయకునిగా రెంటికి న్యాయం చేస్తూ చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డు దక్కిందన్నారు.ఏపీ ఎస్ ఎస్ టి ఎఫ్ ఫోరం రాష్ట్ర అసోసియేషట్ అధ్యక్షునిగా పనిచేసి అందరి మన్ననలను పొందడం జరిగిందన్నారు. ప్రత్యేకించి ఇటీవల కృష్ణానది వరదల ప్రాంతంలో విద్యార్థిని విద్యార్థులకు సేవ చేయటం అనేది అభినందనీయమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎంతో మంది ఉపాధ్యాయులకు విద్యార్థులకు సాంఘిక శాస్త్రంలో మురళీమోహన్ చేసిన సేవలు యన లేనివన్నారు.అవార్డు అందుకున్న మురళీమోహన్ ను వెల్లటూరు పాఠశాల ఉపాధ్యాయులు, మండల పరిధిలోని పలువురు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎంఎడ్ నిరుద్యోగ అభ్యర్థులకు రానున్నవి బంగారు రోజులే

## ఎన్ఈపి అమలు ద్వారా మంచిరోజులు రానున్నాయని పేర్కొన్న ప్రొఫెసర్ హరిబాబు

## 40 మంది ప్రైవేటు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించిన సంఘం నేతలు





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 14: పెన్ పవర్**

నేటి సమాజంలో ఎం.ఎడ్ కోర్సును పూర్తి చేసుకొని ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు రానున్న కాలంలో భవిష్యత్ బంగారుమయం కానున్నాదని,ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందని అందులో భాగంగానే దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా సంస్థలు జాతీయ విద్యా విధానం – 2020 ప్రకారం నడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు అన్నారు. విజయవాడ నగరంలోని వై.వి.రావు సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నందు ఆంధ్రప్రదేశ్ ఎం.ఎడ్. ప్రాస్పెరిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జరిగిన ప్రైవేటు సెక్టార్ నందు పనిచేస్తున్న ఉపాధ్యాయులలో " ఉత్తమ ఉపాధ్యాయులకు " జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సన్మాన కార్యక్రమానికి ఏ.పి.ఎం.పి.ఏ. అధ్యక్షుడు డాక్టర్ భావిసెట్టి రమేష్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి ఏ.కే.యూ.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విధానం ప్రకారం త్వరలో విద్యలో సమూలమైన మార్పులు వస్తాయని అన్నారు. నూతనంగా ఇంటిగ్రేటెడ్ విద్యా కళాశాలలు రానున్నాయని వాటి రాకతో జనరల్ పోస్టు గ్రాడ్యుయేషన్ తోపాటు ఎం.ఎడ్ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు విద్యా బోధనా కళాశాలల్లో అధ్యాపకులుగా నియమితు మంచి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉన్నత విద్య అనేది ప్రతి ఒక్కరికీ భవిష్యత్ లో ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రొఫెసర్ హరిబాబు ప్రైవేట్ ఉపాధ్యాయులకు సూచించారు. మరొక ప్రధాన వక్త,ముఖ్య అతిథిగా హాజరైన పరీక్షల విభాగం సంచాలకులు డి.దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ చదువు అనేది నేటి కాలంలో పరీక్షల కోసమో లేక ఉపాధి అవకాశాల కోసమో కాదని, కేవలం వ్యక్తిలో విజ్ఞానాన్ని పెంపొందించడం కోసమే అని అన్నారు.ప్రజలలో మానవతా విలువలను పెంచి, ప్రజలను మంచి జీవన మార్గంలో నడిపించడానికి ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ఎడ్యుకేషన్ విభాగం డీన్, గుంటూరు లోని సెయింట్ జోసెఫ్ బి.ఎడ్. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.స్వరూప రాణి తన ప్రసంగంలో ఎం.ఎడ్. అభ్యర్థులు విద్యార్జనలో ముందు ఉన్నప్పటికీ ధనార్జనలో బాగా వెనుకబడి ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఎం.ఈ.ఓ,డిప్యూటీ డి.ఈ.ఓ. నియామకాలలో ఎం.ఎడ్.పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతకు తగిన ప్రాధాన్యత కల్పించ వలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా యూనివర్శిటీ బి.ఓ.ఎస్. చైర్మన్ డాక్టర్ వి.వి. శైలజ, వై.వి.ఆర్.సిద్దార్థ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శేషశ్రీ,సంస్థ ప్రధాన కార్యదర్శి చింతాడ.వెంకట రమణ మూర్తి, కోశాధికారి తాళ్లూరి. శ్యాంబాబు, ఇతర సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సైకాలజీ అధ్యాపకుడు డాక్టర్ పసుపులేటి. పాపా రావు తోబాటు మరో 40 మంది ప్రైవేట్ టీచర్లను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సమావేశంలో 200 మందికి పైగా ఏ.పి.ఎం.పి.ఏ. సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్ర సీతక్క జన్మదిన వేడుకలు





**భట్టిప్రోలు, పెన్ పవర్ సెప్టెంబర్ 14**

హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ పీపుల్ నేషనల్ చైర్ పర్సన్ డాక్టర్ జ్ఞాన సుందరి జన్మదిన వేడుకలు భట్టిప్రోలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ పీపుల్స్ సభ్యుడు యన్నం సురేష్ పెసలంక గ్రామంలో మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ నేషనల్ కమిషన్ చైర్మన్ అయిన డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి గారు నేషనల్ స్థాయిలో సగటున ప్రతి మనిషి కొన్ని హక్కులు కలిగి ఉంటారని మానవుని హక్కులు ఎక్కడైతే భంగం కలిగి ఉంటారో అక్కడ నేను ఉన్నాను అంటూ భరోసా కల్పించి నేషనల్ స్థాయిలో అనేక సమస్యలపై పోరాడి అనేకమంది బాధితులను ఆదుకొని న్యాయం చేసే విషయంలో ఆంధ్ర సీతక్కగా ఆమె ముందుండి పేద బడుగు బలహీన వర్గాల వారికి చేదోడు వాదోడుగా ఉంటూ ఆమె సొంత ఖర్చులతో అనేక సమస్యలపై పోరాటం చేసినటువంటి మహోన్నత వ్యక్తి డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి అని ఆయన కొనియాడారు.ఆమె జన్మదినం సందర్భంగా వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామంలో కేకును కట్ చేసి,ఆమె నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి అనేక పేద కుటుంబాల వారికి మరియు ఎవరికైతే మానవ హక్కులు భంగం కలిగిందో వారికి అండగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని సీఎం న్యూస్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఎస్సీ ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యన్నం సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంతగాని కనకరత్నం, జోయ్ వంశీ,కంభం సురేష్,పెనమాల ప్రభాకర్,పోలిమెట్ల నాగేశ్వరరావు, నాగులపాటి సుబ్బారావు,ఎన్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి సర్టిఫికెట్ పోయినది దొరికిన వారు అందజేయగలరు

**పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 14**

మండలంలోని ఇప్పగుంట గ్రామానికి చెందిన చాగంటి హరిబాబు గత బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో పని నిమిత్తం తీసుకోని వచ్చి, పని పూర్తియిన తరువాత మోటార్ వాహనం పై ఉంచి ప్రక్కకు వెళ్లి వచ్చి చూడగా కనపడకుండా పోయినాయని తెలిపారు. అవి దొరకిన వారు 8186086878 అను నెంబర్ కు తెలుపగలరని కోరారు.

## శ్రీ చైతన్య ఒలింపియాడ్ స్కూల్లో హిందీ దివాస్ వేడుకలు

### హిందీ పండిట్ షేక్ ఖాదర్ కు చిరు సత్కారం..



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 14 :**

పట్టణంలో గత 20 సంవత్సరాలుగా వివిధ పాఠశాలలలో హిందీ ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు అర్థమయ్యలాగ పాఠాలను బోధించి ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు క్రమ శిక్షణ దేహ ధారుఢ్యం పై అవగాహన కల్పించటం నిత్య విద్యార్థి లాగా పాఠాలను బోధించే చిలకలూరిపేట కు చెందిన ఖాదర్ మాస్టర్ ను హిందీ దివాసను పురస్కరించుకొని నరసర రావు పేట లోని శ్రీ చైతన్య ఒలింపియాడ్ స్కూల్ ఆవరణలో పాఠశాల అధ్యాపకులు శాలువాతో సత్కారం చేశారు, ఈ సందర్భంగా హిందీ మాస్టర్ అయిన షేక్ ఖాదర్ మాట్లాడుతూ తన తోటి ఉపాధ్యాయునిలు ,ఉపాధ్యాయులకు విద్యార్థినీ విద్యార్థుల అందరికీ హిందీ దివస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14 వ తేదీన హిందీ జాతీయ దినోత్సవం రాజ్యాంగం ప్రకారం జరుపుకుంటారని ఆయన గుర్తు చేశారు.విద్యార్థినీ విద్యార్థులు అందరూ హిందీ నేర్చుకోవడం వలన జీవితాంతం ఎంతో లాభం చేకూరుతుందని తెలిపారు, హిందీ దివాస్ ని పురస్కరించుకుని తనని సత్కరించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగుర్ వలి. క్యాంపస్ డీన్ సుబ్బారావు. తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్‌లో ఘనంగా హిందీ దివాస్ వేడుకలు







**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 14**

స్థానిక పామూరు రోడ్డు లోగల బి.ఆర్ ఆక్సఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ నందు హిందీ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్సఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబరు 14న హిందీ భాషా దినోత్సవంగా జరుపుకుంటారని, భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏక తాటిపై నడిపేందుకు హింది భాష ఆనాడు దోహద పడినందున గాంధి స్ఫూర్తితో 1949, సెప్టెంబరు – 14న హిందీని కేంద్రప్రభుత్వం అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కర్, బి. నరేంద్ర, డీన్ రామరావు, ప్రిన్సిపాల్స్ మల్లి కార్జున్, నజీర్, సునీత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి నేతలకు ఎమ్మెల్యే ఇంటూరి పరామర్శ





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 14**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కందుకూరు పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు కంద్రా మాల్యాద్రి తండ్రి సోమయ్య శుక్రవారం చుట్టుగుంట గ్రామంలో కన్నుమూశారు. అలాగే మరో సీనియర్ నాయకుడు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు మాతృమూర్తి లక్ష్మమ్మ నిన్న ఓగూరు గ్రామంలో చనిపోయారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిన్న అందుబాటులో లేని కారణంగా శనివారం సాయంత్రం ఆయా గ్రామాలకు వెళ్లి, ఇద్దరు టిడిపి నేతలను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, అల్లం రాధయ్య, పచ్చవ తిరుపతిస్వామి, గుళ్ళా శ్రీనివాసులు, రాయపాటి శ్రీనివాసరావు, ఇంకా పలువురు నాయకులు ఉన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సందర్శించిన టిఆర్ఆర్ విద్యార్థులు




**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 14**

స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు కందుకూరు పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్ లో జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని క్షేత్ర పర్యటనలో భాగంగా సందర్శించారు. ఏదైనా కేసులో ఇరు పార్టీల వారు ఉపశమనం పొందేందుకు జాతీయ న్యాయ సేవలు విభాగం తీసుకొచ్చిన ప్రత్యామ్నాయ కేసుల పరిష్కారాల ప్రక్రియే ఈ లోక్ అదాలత్. జాతీయ స్థాయిలో సంవత్సరానికి నాలుగు సార్లు నిర్వహించే లోక్ అదాలత్ అనేది కక్షిదారుల తమ కేసులను పరిష్కరించుకోవడానికి ఒక సువర్ణ అవకాశం. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కేసుల సరళి, కోర్టు ప్రొసీడింగ్స్, కేసుల రాజీ పద్ధతి, ఉచిత న్యాయ సహాయం మరియు న్యాయవ్యవస్థ పనితీరుని నిశితంగా పరిశీలించారు. ఈ సందర్శన తమ అవగాహనను పెంచిందని, న్యాయవ్యవస్థలోకి తమను భాగం అయ్యేలా చేయడానికి అవకాశం కల్పించిందని కార్యక్రమానంతరం విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కోటపాటి నరేష్ రాజా, కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాజ్ గోపాల్ బాబు పాల్గొని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసి, విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలను చూసేందుకు అనుమతి ఇచ్చిన లోక్ అదాలత్ చైర్మన్, సివిల్ జడ్జ్ జె. శోభా రాణి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర ఉత్తమ ఎడ్యుకేటర్ అవార్డ్ అందుకున్న డాక్టర్ పసుపులేటి



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 14**

ఆంధ్రప్రదేశ్ ఎంఎడ్ ప్రోస్పర్టీ అసోసియేషన్ (ఏపీఎంపీఏ) చే ఒంగోలు కు చెందిన డాక్టర్ పసుపులేటి పాపారావు రాష్ట్ర ఉత్తమ ఎడ్యుకేటర్ అవార్డ్ అందుకున్నారు. విజయవాడలోని వైవి. రావు సిద్దార్థ బిఎడ్ కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పరీక్షల సంచాలకులు డి. దేవానందరెడ్డి, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యా విభాగం డీన్ ప్రొఫెసర్ టి. స్వరూపరాణి చేతుల మీదుగా పాపారావు అవార్డును అందుకున్నారు. గత రెండు దశాబ్దాలుగా విద్యా విభాగంలో, సైకాలజీ రంగంలో డాక్టర్ పసుపులేటి చేసిన కృషికి గుర్తింపుగా అవార్డు ను పసుపులేటి కి అందించినట్టు నిర్వహకులు తెలిపారు. మరి ముఖ్యంగా ఎందరో విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయన సొంతమని నిర్వహకులు ఈ సందర్భంగా పసుపులేటిని కొనియాడారు. సైకాలజీ రంగంలో పసుపులేటి కృషి అమోఘమని, ప్రభుత్వ పాఠశాల, హాస్టల్ విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడి నిర్వహణ, సరైన అధ్యయన పద్ధతుల గురించి పసుపులేటి చాలా తరగతులు నిర్వహించారని, పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో పలు కథనాలు వ్రాస్తూ అటు మనోవిజ్ఞానవేత్తగా, విద్యావేత్త గా డాక్టర్ పసుపులేటి చేసిన కృషిని నిర్వాహకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఎడ్యుకేటర్ అవార్డ్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. తనకు విద్యా, మనోవైజ్ఞానిక రంగాలు రెండు కళ్ళ వంటివని, ఆ రంగాల అభివృద్ధి కి రాబోయే కాలంలో మరింత కృషి చేస్తానని తెలిపారు. అవార్డ్ అందుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ పసుపులేటి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్ పసుపులేటి పాపారావును అభినందించారు.

## కాల్వపల్లి సమీపంలో వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య



**గిద్దలూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 14**

రాచర్ల మండలం,కాల్వపల్లి బస్టాండ్ సమీపంలో డంపింగ్ యార్డ్ వద్ద ఎనుముల వెంకటేశ్వర్లు 40 సం,అనే వ్యక్తి శనివారంనాడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అనారోగ్యంతో నంద్యాల వైద్యశాలలో చికిత్సలు చేయించుకుని ఇంటికి తిరిగి వస్తూ మనస్థాపానికి గురై ఉరివేసుకొని చని పోయినట్లు తెలుస్తుంది. మృతునికి భార్య రంగమ్మ ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వెంకటేశ్వర్లు మృతికి గల కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రేణుక రెడ్డి



పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 14

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పొదిలి ఆల్ఫా ఉన్నత పాఠశాలకు చెందిన రేణుక రెడ్డి ఎంపికయ్యారు శనివారం నాడు విజయవాడలోనే సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ ప్రాస్పరిటీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రేణుక రెడ్డికి ఘనంగా సన్మానించి, అవార్డు అందజేశారు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న రేణుక రెడ్డి పొదిలి ఆల్ఫా హై స్కూల్లో మాథ్స్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్నారు విజయవాడలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి దేవేందర్ రెడ్డి, ఆంధ్ర కేసరి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు, నాగార్జున యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ స్వరూప తోపాటు పలువురు ప్రొఫెసర్, ప్రిన్సిపాల్ పాల్గొని రేణుక రెడ్డిని అభినందించారు

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి





వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 14

స్థానిక మండలంలోని వడ్డెర కాలనీలో శనివారం జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. కళ్యాణానికి దూరప్రాంతాల నుంచి కుటుంబాలతో సహా తరలిరావడంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వారందరినీ ఎమ్మెల్యే పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలకు గాయాలు





వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 14

బడేవారిపాలెం తూర్పు వైపున జాతీయ రహదారిపై మలుపు వద్ద శనివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. సింగరాయకొండ మండలం శానంపూడి నుంచి వలేటివారిపాలెం మండలం శాఖవరం వైపు వెళ్తున్న ఆటో మొగిలిచర్ల నుంచి కందుకూరు వైపు వస్తున్న స్కూటీని ఢీ కొట్టింది. ఈసంఘటనలో స్కూటీపై ఇద్దరు మహిళల ముఖాలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన తర్వాత ఆటో ఆపకుండా వెళ్లిపోవడంతో, అది గమనించిన కొంతమంది యువకులు ఆటోను వెంబడించి, డ్రైవర్ ను సంఘటనా స్థలానికి తీసుకొచ్చారు. అదే సమయంలో వలేటివారిపాలెం వైపు వెళుతున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మహిళలను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారిని దగ్గరుండి అంబులెన్స్ లో ఎక్కించి కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకు పంపించారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని, ర్యాష్ డ్రైవింగ్ చేయవద్దని ఆటో డ్రైవర్ ను గట్టిగా మందలించారు.

# రాలిన అరుణ తార

### జనవిజ్ఞాన వేదిక

### రాష్ట్ర నాయకులు పి. స్వరూప రెడ్డి





గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 14

కొంతమంది ప్రజల కోసం పుడతారు. ప్రజల కోసం బతుకుతారు. చివరి క్షణం వరకు ప్రజలే ఊపిరి అవుతారు... ఆయనే "సీతారాం ఏచూరి.". ప్రజా సమస్యల కోసం జీవితాన్ని అర్పించిన అసలు సిసలైన వామపక్షవాది. జనం సమస్యల కోసం ఎర్ర జెండా సాక్షిగా ఉవ్వెత్తున ఉద్యమించిన నిత్య పోరాటశీలి "సీతారాం ఏచూరి" వామపక్ష యోధుడు, ఆర్థిక వేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్టు సీతారాం ఏచూరి. తన భౌతిక కాయాన్ని ప్రజలకే అంకితం చేసిన నిస్వార్థ ప్రజా నేత యని జన విజ్ఞానవేధిక రాష్ట్రనాయకులు పి స్వరూపరెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రజాసంఘాల కార్యాలయంలో సీతారాం ఏచూరి కి ఘనంగా నివాళులు అర్పించారు ఈసందర్భంగా స్వరూప రెడ్డి ప్రసంగించారు ఆధునిక రాజకీయాలలో దాదాపుగా నైతిక విలువలు కనుమరుగు అయిపోయాయి. అధికారం లేకుండా అర్ధగంట కూడా ఉండే పరిస్థితిలో నేటి నాయకులు లేరని.నేటి రాజకీయాల్లో డబ్బు పంపిణీ సర్వసాధారణంఅయిపొయిందని. ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు అతీతంగా అనేక ఏళ్ల నుండి రాజకీయ రంగంలో ఉంటూ పోరాటయోధుడిగా , నిజాయితీపరుడిగా పేరు పొందిన తెలుగు బిడ్డ, మంచి మనిషి ఏచూరి లేరనే విషయం వాస్తవం అయినప్పటికీ,అంత త్వరగా జీర్ణించుకోలేనిదన్నారు. తల్లితండ్రులది కాకినాడ, పుట్టింది మద్రాసు, పాఠశాల విద్య హైదరాబాదులో, 1969 తెలంగాణ ఉద్యమం వల్ల ఢిల్లీకి మార్పు, సీబీఎస్ఈ ఎగ్జామ్స్ లో ఈ దేశంలోనే టాప్ ర్యాంకర్, తర్వాత ఎస్ఎఫ్ఐ ద్వారా వామపక్ష ఉద్యమాల్లో అడుగుపెట్టి, ఢిల్లీలో మూడుసార్లు జె. ఎన్. యూ అధ్యక్షుడిగా పనిచేసిన అలాగే ఎమర్జెన్సీలో అండర్ గ్రౌండ్ లో ఉండి పోరాడి తర్వాత అరెస్టై జైల్లో ఉన్నారన్నారు, నేటికీ నిరంతర పోరాట యోధుడు, ప్రజలను ఎన్నో పోరాటాలతో గెలిపించిన ఆయన ఊపిరితిత్తుల జబ్బుతో పోరాడి నేడు ఓడిపోయారని. సిపిఎం పార్టీలో 32 సంవత్సరాల నుంచి పొలిట్ బ్యూరోలో పనిచేస్తూ దాదాపు గత పది సంవత్సరాలుగా సిపిఎం పార్టీకి 5వ ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టిన ఏచూరి 2005 నుంచి 17 వరకు పార్లమెంట్ సభ్యులుగా కూడా పనిచేశారన్నారు. ఆయన మరణం కోట్ల మందికి, మరీ ముఖ్యంగా వామపక్షాలకి, ప్రజాస్వామ్య వాదులకు, దేశానికి కూడా తీరని లోటు అన్నారు. ఆయన మంచి ఉద్యమ నాయకుడే కాదు. గొప్ప విద్యావంతుడు.మంచి రచయిత. నిరంతర అధ్యయన శీలి. నేడు నాయకులుగా చలామణి అవుతున్న అనేకమందిలో పుస్తకాలు చదివే అలవాటు తగ్గిపోయిందని.నిత్యం పరిశీలనతో చదవాలనే విషయాన్ని మనం ఏచూరి నుండి నేర్చుకోవాలన్నారు.

## అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేయాలి

### పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్14

పోన్నూరు వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన అంబటి మురళీ ఆధ్వర్యంలో గుంటూరు నగరం నడిబొడ్డున నిర్మాణం జరుగుతున్న గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ అంతా అడ్డగోలుగా నిర్మాణం జరుగుతుందని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్ ఆరోపించారు. 2015లో రెండు సెల్లార్ లు, ఐదు ఫ్లోర్ లో కోసం అనుమతి తీసుకొని ఎక్కువ నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. 2017లో 15 ఫ్లోర్ లకి అనుమతి అడగడం జరిగిందని ఆనాటి నుంచి ఈనాటి వరకు వాటికి ఎలాంటి అనుమతులు లేవు.ఈ వెంచర్ వెనుక పక్కన రెల్వే ట్రాక్ ఉందని, రైల్వే పట్టాల నుంచి 75 అడుగుల దూరం వదిలి పెట్టాలని రెల్వే శాఖ ఎన్వోసీ ఇవ్వడం జరిగిందన్నారు. రైల్వే ఎన్వోసీకి బిన్నంగా ఇక్కడ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోలేదని తెలిపారు. సరైన అనుమతులు లేకుండా ప్రభుత్వానికి , కార్పోరేషన్ అధికారులను మోసం చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని వెల్లడించారు. ఫైర్, ఎన్విరాన్మెంటల్, ఎయిర్ ట్రాఫిక్ ఎన్వోసీ, మైనింగ్ సెస్, ఇన్సురెన్సు పాలసీ ఉండాలి ఏ ఒక్కటి లేవని అన్నారు అధికారులు వాళ్లతో కుమ్మక్కు అయి ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. సుమారు 5వందల మందికి పైగా వినియోగ దారులను మోసం చేశారని ఆరోపించారు.. సామాన్యుడిపై ప్రతాపం చూపించే అధికారులు వీళ్ల మీద ఎందుకు యాక్షన్ తీసుకోలేదని ప్రశ్నించారు. వందల మంది వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు వీళ్ల పై చర్యలు చేపట్టాలన్నారు. రైల్వే అనుమతి కోసం ఒక ప్లాన్, కార్పోరేషన్ అనుమతి కోసం మరో ప్లాన్ ఇస్తారు, ఇన్ని లోపాలు ఉన్నా ఇప్పటికి నిర్మాణం చేపట్టడానికి కారణం అయిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణాలు ఆపి వినియోగదారులకు న్యాయం చేయాలన్నారుఅధికారులు స్పందించకపోతే అధికారులపై చట్టపరమైన చర్యలు హెచ్చరించారు.

## మాలకొండ ఆదాయం రూ. 11,74,616



వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 14

అయ్యవారిపల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ. 11,74,616 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్యార్థుల మేధస్సుకు పదును కోసమే హాబీ ల్యాబ్ ఏర్పాటు

### యలమంచిలి విద్యాసంస్థల సీఈవో.యలమంచిలి రామకృష్ణ, ప్రిన్సిపాల్ డా. రవికుమార్



చీరాల, సెప్టెంబర్ 14,పెన్ పవర్

విద్యార్థులకు సాంకేతి క పరిజ్ఞానం పై, పూర్తి స్థాయి లో అవగాహనా కల్పించడంతో పాటుగా, సృజనాత్మకతను, ఊహాశక్తిని పెంపొందించేందుకు, అనువుగా కళాశాలలో హాబీ ల్యాబ్ ఏర్పాటు చేశామని, యలమంచిలి విద్యాసంస్థల సీఈ వో యలమంచిలి రామకృష్ణ, చీరాల వి. ఆర్.ఎస్. అండ్ వై.ఆర్.ఎన్. ఇంజనీరింగ్ కళా శాల అకడమిక్ డైరెక్టర్, ప్రిన్సి పాల్ డాక్టర్ పొగడదండ.రవి కుమార్ లు స్పష్టం చేశారు. చీరాల వి.ఆర్.ఎస్ అండ్ వై.ఆర్.యన్. ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ దేని పురస్కరించుకొని, కళాశాల లోని విద్యార్థుల సాంకేతిక నెపుణ్యాన్ని పెంపొందించుకొ నేందుకు, కళాశాలలో ఏర్పా టు చేసిన మోక్షగుండం విశ్వే శ్వరయ్య ఎక్స్ లెన్స్ సెంటర్ ను, యల మంచిలి విద్యా సం స్థల సీఈఓ యలమంచిలి రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా యలమంచిలి వి ద్యా సంస్థల సీఈఓ యలమం చిలి రామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే, వినూత్న ఆ లోచనలతో, ప్రతి విద్యార్థిని ఒ క ఆవిష్కరణ కర్తగా, తీర్చిది ద్దాలనే లక్ష్యంతోనే, కళాశాల లో "ఎక్స్ లెన్స్" సెంటర్ ఏర్పా టు చేశామని, తద్వారా విద్యా ర్థులకు అత్యాధునిక సాంకేతి క పరిజ్ఞానం కలిగిన పరికరాల ను, అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. దీంతో విద్యా ర్థులు స్వయంగా టెక్నాలజీ సహాయంతో, నూతన ఆవిష్క రణలు రూపొందించే వాతావర ణాన్ని కలిపించినట్లయిందన్నారు.

ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంజనీర్స్ దే ని పురస్కరించుకొని, కళాశాలలో ని విద్యార్థులకు, పోస్టర్ ప్రెజెం టేషన్, క్విజ్, పేపర్ ప్రజెంటేష న్, ప్రాజెక్ట్ ఎక్స్పోవంటి పోటీ లను నిర్వహించారు. ఆయా పోటీలలో ప్రతిభ చూపిన వి ద్యార్థులకు, యలమంచిలి విద్యా సంస్థల సి.ఇ.ఓ. యలమంచిలి రామకృష్ణ, చేతుల మీదుగా పోత్సాహక బహుమ తులను అందజేశారు. కార్యక్ర మంలో అధ్యాపక, అధ్యాపకే తరసిబ్బంది, విద్యార్థినీ, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## సంయుక్త నృత్య కళా నిలయానికి 30 వేల రూపాయలు అందజేసిన మాజీ రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు





కావలి, పెన్ పవర్ సెప్టెంబర్ 14

కావలి పట్టణం తుఫాన్ నగర్ లో నాట్య గురువు గంగపట్నం లిఖిత నిర్వహిస్తున్న సంయుక్త నృత్య కళా నిలయం అద్దె చెల్లించడానికి మాజీ రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు బి యం ఆర్ ట్రస్ట్ ద్వారా 30 వేల రూపాయలు సంయుక్త నృత్య కళా నిలయానికి పంపించడం జరిగింది.ఈ సందర్భంగా నాట్య గురువు గంగపట్నం లిఖిత మాట్లాడుతూ తాను నిర్వహిస్తున్న సంయుక్త నృత్య కళా నిలయానికి అవసరమైన అద్దెను చెల్లిస్తామని బి యం ఆర్ గతంలో హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు సంవత్సరాలుగా సంయుక్త నృత్య కళా నిలయానికి అద్దె కడుతూన్నారు అని తెలిపారు. దానిలో భాగంగానే నేడు తమ యొక్క నృత్య కళా నిలయానికి 30 వేల రూపాయలు విరాళం అందజేశారని తెలిపారు. సంయుక్త నృత్య కళా నిలయానికి అవసరమైన బిల్డింగ్ నిర్మించే వరకు అద్దె చెల్లిస్తానని తెలిపిన మంచి మనసున్న మహరాజు,నా ప్రాణ దాత,మా ఆరాధ్య దైవంగా భావించే బీదా మస్తాన్ రావు కి ఋణపడి ఉంటామని తెలిపారు.

## వరద బాధితులకు రెడ్ క్రాస్ సంస్థ చేయూత





భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 14

ఇటీవల జరిగిన కృష్ణ నది వరదల కారణంగా నష్టపోయిన గ్రామాల్లో శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో కొల్లూరు మండలం జువ్వలపాలెం గ్రామంలో మరియు భట్టిప్రోలు మండలం, చింతమోటు గ్రామంలో నీటిలో మునిగిపోయిన కుటుంబాలకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రేపల్లె రెడ్ క్రాస్ నిర్వహణలో రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి పంపించిన వంటపాత్ర సెట్లు(కిచెన్ సెట్లు)మరియు టార్పాలిన్ షీట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య ఆధ్వర్యంలో నిర్వహించబడినది .ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వాలంటీర్లు,డి వంశి,కార్తీక్, జె చంద్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవటానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని రాబోయే కాలంలో ప్రజలకి డిజాస్టర్ మేనేజ్మెంట్, ఫస్ట్ ఎయిడ్ ట్రీట్మెంట్ మీద ప్రజలకు అవగాహన కార్యక్రమాలు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని డాక్టర్ వసంతం వీర రాఘవయ్య తెలియజేశారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో

# 418 కేసుల పరిష్కారం





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 14**

జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా గిద్దలూరు కోర్టు ఆవరణంలో రెండు బెంచులు ఏర్పాటు చేశారు. బెంచ్ 1 నందు సివిల్ కేసులు పరిష్కరించగా . బెంచ్ 2 నందు క్రిమినల్ కేసులు పరిష్కరించేశారు. బెంచ్ వన్ కు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్,న్యాయవాద సభ్యులుగా జి .ఆనంద్ కుమార్ చల్లగాలి పోలయ్య వ్యవహరించారు. పర్మినెంట్ ఇంజక్షన్ మూడు కేసులు, పార్టిషన్ కేసు ఒకటి, నగదు కేసులు 16 కు రు 39,70,592 లు ఈ పి కేసులు 5 రాజీ పడగా పరిహారముగా రూ 10, 38 ,890 వేల రూపాయలు,బ్యాంక్ కేసులు 3 కు రూ 1,27,000, లు బి.యస్.న్.ల్. కేసులకు రూ10 కు 7,105 రూపాయలు కక్షి దారులకు అందినవి. బెంచ్ 2 కు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రొసైడింగ్ ఆఫీసర్ బి.మేరీ సారా దానమ్మ, న్యాయవాద సభ్యులుగా ఎం. పిచ్చయ్య యాదవ్ డి. సంధ్యారాణి వ్యవహరించారు. భరణం కేసులు 9 కు రూ 33,00,000 రూపాయలు, చెక్ బౌన్స్ కేసులు 2 కు 3 ,83,000 వేల రూపాయలు, గృహహింస కేసులు 4 ,రాజీ పడదగిన క్రిమినల్ కేసులు 108 , అడ్మిషన్ కేసులు 15, ఎస్ టి సి కేసులు 242 పరిష్కరింపబడినవి.గిద్దలూరు కోర్టు లో 418 కేసులు శనివారంనాడు పరిష్కరించారు.మొత్తము 88 లక్షల 26 వేల 587 రూపాయలు కక్షిదారులకు ముట్టినవి. అనంతరం హాస్టల్ సందర్శనలో



జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు నందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్ గిద్దలూరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖలోని ప్రభుత్వ బాలుర వసతి గృహము ఒకటి,రెండు , గిరిజన బాలుర సంక్షేమ స్కూలు , వసతి గృహమును ఆకస్మికముగా తనిఖీ చేశారు. బాలురకు అందుతున్న వసతులను పరిశీలించి కొంతమేర అసంతృప్తి వ్యక్తం చేశారు. సంవత్సర కాలముగా వారికి మెనూ బిల్లులు అందకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన బాలుర రెసిడెన్షియల్ స్కూల్ నందు ఫిజిక్స్ , సోషల్ స్టడీస్ సబ్జెక్టులకు అధ్యాపకులు లేరని తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తపరిచారు .పదవ తరగతి చదివే పిల్లలకు బోధన సిబ్బంది సరియైన సంఖ్యలో లేకపోవడం వలన చాలా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఉన్నతాధికారులకు సమాచారం అందించి సరియైన అధ్యాపకులను ఏర్పాటు చేసుకోవలసినదిగా ఆదేశించారు.వసతి గృహం 2 కు సరైన కాంపౌండ్ గోడ లేకపోవడం విచారకరమన్నారు. న్యాయ సేవాధికార చట్టము, నిర్బంధ ఉచిత విద్య ,ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవలసినదిగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ. కె.సురేష్ ,న్యాయ వాదులు ఎం. పిచ్చయ్య యాదవ్, కె .రవి ప్రకాష్ బాబు, చల్లగాలి పోలయ్య, ఎంఏ రైడర్ బాబు, జనార్ధన్ ,జి. ఆనంద్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, హాస్టల్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా

# హిందీ దివాస్ వేడుకలు...



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 14**

స్థానిక నర్సరావుపేట రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాల నందు "హింది దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రిన్సిపల్ బి. మహేష్ విచ్చేసి, జ్యోతిప్రజ్వలను చేసి, తదుపరి హిందీ భాషా ప్రాముఖ్య – తను పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం మొదలైన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పిల్లలందరు వివిధ వేషదారణంతో అందరిని మెప్పించారు. తరువాత హింది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఏ. జి.ఏం అంజయ్య,అర్ ఐ అప్పాజీ, అకడమిక్ కోఆర్డినేటర్ – కే శ్రీనివాస రావు , వైస్ ప్రిన్సిపల్ పి. కాశీ విశ్వనాథ్ , ఏ. ఓ – కోటి , జీవ్ షబ్బీర్ , సి బ్యాచ్ ఇన్చార్జి కార్తీక్ ఫైమరీ, ఫ్రీ ఫైమరీ ఇన్చార్డులు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యా యేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విపత్తును రాజకీయం చేస్తున్న ఘనత జగన్‌ది....

### కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు జగకు లేదు..

### జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి.

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 14**

మాజీమంత్రి ప్రకృతి విపత్తులను సైతం కూటమి ప్రభుత్వ వైఫల్యాలుగా చెప్పడం వైసీపీ అధినేత జగన్‌కే చెల్లిందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి విమర్శించారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మట్లాడుతూ బురద రాజకీయాలకు మాజీ సీఎం జగన్‌రెడ్డి పెట్టింది పేరని, రాష్ట్రంలో వరద బాధితులకు సహాయం చేయాల్సిందిపోయి రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడానికి ప్రయత్నిస్తున్నాడని మండి పడ్డారు. జగన్‌రెడ్డి పిఠాపురంలో వరద బాధితులను పరా మర్శించడానికి రాలేదని, బురద రాజకీయాలు చేయడానికి వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు జగన్‌కు లేదు వరద బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం నిలబడిందని, జైల్లో ఉన్న క్రిమినల్స్‌ను పరా మర్శించడానికి ఉన్న సమయం వరద బాధి తులను పరామర్శించటానికి లేదన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు జగన్‌రెడ్డికి లేద ని, వైసీపీ ప్రభుత్వ హయంలో వరదలు వచ్చినప్పుడు తాడేపల్లి కొంపను వదిలి బయ టకు రాలేదన్నారు. ప్రకృతి వనరులను దోచు కోవడమే పనిగా పెట్టుకుని రాష్ట్ర అభివృద్ధిని, జల వనరుల శాఖను నిర్లక్ష్యం చేయడం వల్లే నేడు వరద ప్రభావం ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై పడిందని వెల్లడించారు. వరద ప్రాంతా ల్లో పర్యటన సందర్భంగా జగన్ చేసిన వాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గొల్లప్రోలులో వైసీపీ హయాంలో ఇచ్చి ప్రస్తుతం ముంపునకు గురైన జగనన్న కాలనీలో పర్యటించే ధైర్యం జగన్‌కు లేకపోయిందన్నారు.ఏలేరు ఆధునికీకరణకు చంద్రబాబు నిధులు



ఇచ్చి పనులకు శంకుస్థాపన చేశారని.. తీరా జగన్ అధికారంలోకి వచ్చి రివర్స్ టెండరరింగ్ పేరుతో పనులు రద్దు చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం ఏలేరు వరద ముంపు పాపం అంతా జగన్ దే అని అన్నారు. విపత్తును రాజకీయం చేస్తున్న ఘనత జగన్‌దేనన్నారు.

# ప్రత్తిపాటి నారాయణమ్మ కు ప్రజా ప్రతినిధులు మంత్రులు,మాజీ మంత్రులు, ఎమ్మెల్యే లు నివాళులు..







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 14**

మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం నాడు స్థానిక పండరి పురంలోని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నివాసానికి విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్ర .మాజీ మంత్రి నక్కా ఆనందబాబు. పరిటాల సునీత.ఎమ్మెల్యే లు ధూళిపాళ్ల నరేంద్రకుమార్. యార్ల గడ్డ వెంకట్రావు. అరవింద బాబు మాజీ ఎమ్మెల్యే లు కరణం బలరాం మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు. చిట్టబత్తుని చిట్టిబాబు.ప్రత్తిపాటి నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా నాయకులు పత్తిపాటి నారాయణమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడ్ని వేడుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తేళ్ల సుబ్బారావు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరి ముల్లా. జనసైన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్.టీడీపి నాయకులు రసూల్ .తను బొద్ది హరిబాబుల్ రెడ్డి.మురకొండా మల్లి బాబు.షేక్ అజారుద్దీన్.నాగ పూర్ణ .జవ్వాజి బుచ్చిబాబు.తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మోడీ జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే అశోక్‌కు ఆహ్వానంబీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 14**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు ఈ నెల 17 న గిద్దలూరు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించనున్నారు ఈ వేడుకలకు గిద్దలూరు కూటమి ఎమ్మెల్యే ముత్తుముల ఆశోక్ రెడ్డిని స్థానిక బిజెపి నాయకులు శనివారంనాడు ఆయన నివాసానికి వెళ్లి ఆహ్వానించారు ఆశోక్ రెడ్డిని ఆహ్వానం పలికిన వారిలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా కార్య వర్గ సభ్యులు ము ప్పా రీ శ్రీనివాసులు,రాష్ట్ర కిసాన్ మార్చ కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు, మారుతి ప్రసాద్,బీజేపీ నాయకులు చీదర్ల రమేష్ బాబు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 14**

యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పగిడి వేణు గోపాల్ తనయ పగిడి మీనా జన్మదినోత్సవం సందర్భంగా గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలకు 25 కేజీల రైస్ ప్యాకెట్ మరియు పండ్లు బ్రేడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ జన్మదినోత్సవ వేడుకలు హంగు ఆర్భాటాలకు వృథా ఖర్చుకూ దూరంగా ఉండి ఎవరూ లేరని మదనపడుతున్న మానసిక వికలాంగుల మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకుని వారి కళ్ళల్లో ఆనందాన్ని వారి మోముల్లో చిరునవ్వులను చూసినప్పుడే నిజమైన జన్మ దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి. కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# పివిఆర్ చౌదరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు



**దర్శి పెన్ పవర్ సెప్టెంబర్ 14**

నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు పివిఆర్ చౌదరి మరణం కమ్యూనిస్టు పార్టీకి, ఉద్యమానికి తీరని లోటుని సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు అన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకునిగా, జిల్లా అధ్యక్షుడిగా కార్మిక ఉద్యమాన్ని నడిపిన చౌదరి ఇక లేరని వార్త కార్మిక వర్గానికి తీరనిలోటు సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శిగా పనిచేస్తూ విజయవాడ వరద బాధితులకు బియ్యం పంపిణీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని మరణించడం బాధాకరమని అన్నారు. శనివారం ఒంగోలు సిపిఐ కార్యాలయంలో పివిఆర్ చౌదరి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆ కరుణానిధి, బి కే ఎమ్ యు నాయకులు జూపల్లి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# నేతాజీ సేవా సమితి సామాజిక సేవలు ప్రశంసనీయం



**చీరాల, సెప్టెంబర్ 14,పెన్ పవర్**

నేతాజీ సేవా సమితి నిరంతరం కొనసాగిస్తున్న సా మాజిక సేవలు ప్రశంసనీయ మని, పలువురు వక్తలు అన్నా రు. నేతాజీ సేవా సమితి, పేరా ల వారి ఆధ్వర్యంలో, పేరాల చిన్న రథం సెంటర్ వద్ద గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ వి గ్రహం వద్ద, నిరంతరం కొనసా గిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా, నిరుపేదలకు, రిక్షా, ఇతర కార్మికులకు అల్పాహారా న్ని పంపిణీ చేశారు. తొలుత సమితిసభ్యులు,నేతాజీ సుభా ష్ చంద్రబోస్ విగ్రహానికి, పూల మాలలు వేసి, ఘనంగా నివా ళులర్పించారు. కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు చుండూరి కృష్ణ మూర్తి, పవని భాను చంద్ర మూర్తి, సమితి సభ్యులు చం ద్ర, మణి బాబు, ప్రసాదరావు, నేతాజీ అభిమానులు తది త రులు పాల్గొన్నారు.